# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 28 డిసెంబర్ 2025 | సంపుటి: 9 | సంచిక: 359 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




అత్యంత పొడవైన

## ఎక్స్‌ప్రెస్ వే సొరంగం

9

## ఇద్దరమ్మాయిల ప్రేమ పెండ్లి



బీహార్‌లోని మధేపురా జిల్లా వేర్వేరు గ్రామాలకు చెందిన ఇద్దరు యువతులు వివాహబంధంతో ఒక్కటయ్యారు.

9

ఆస్తుల వివరాలు

## వెల్లడించాల్సిందే




- ఐఏఎస్‌లకు కేంద్రం వార్నింగ్
- లేని పక్షంలో ప్రమోషన్లు నిలిపేస్తామని స్పష్టీకరణ

నిర్దేశిత గడువు లోపల తమ ఆస్తుల వివరాలు సమర్పించాల్సిందేనని ఐఏఎస్ ఆఫీసర్లకు కేంద్రం హెచ్చరించింది.

2

“ ఉపాధి హామీ పథకం కేవలం ఒక స్కీమ్ కాదు.. అది గ్రామీణ పేదల ఆకలి తీరుస్తున్న కల్పతరువు. కరోనా వంటి కష్టాలంలో కోట్లాది కుటుంబాలను ఆదుకున్నది ఈ పథకమే. పేరును తొలగించి జాతిపితను అవమానించారు. కనీస చర్చ కూడా చేయకుండా పేరు మార్చారు.. ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరిక వ్యవస్థా?..

:రాహుల్ గాంధీ



# ఉపాధి హామీ బచావో ఉద్యమం

- జనవరి 5 నుంచి ప్రారంభించాలని సీడబ్ల్యూసీలో ఏకగ్రీవ తీర్మానం
- మహాత్ముడి పేరును ఏకపక్షంగా తొలగించడంపై ఆగ్రహం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశ వివరాలను వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 27 ( మనం బ్యూరో ) : జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం' బచావో ఉద్యమం ప్రారంభించాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కొత్తగా నిర్మించిన ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్, గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తదితర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక మాద్యమం 'ఎక్స్' వేదికగా సీడబ్ల్యూసీ నిర్ణయాలను వెల్లడించారు. జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం' బచావో ఉద్యమం ప్రారంభించాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని వెల్లడించారు. పేదవాడి ఆకలి తీర్చి, ప్రతి పౌరుడి ఉపాధికి హామీ ఇచ్చి, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన చేకూర్చే బహుళ ప్రయోజనాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం

...మిగతా 2లో

చరిత్ర సృష్టించిన

## దియాబిను

21 ఏండ్లకే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక

ఈ ఘనత సాధించిన తొలి జెన్-జీగా సంచలనం



తిరువనంతపురం, డిసెంబర్ 27 : 21 ఏండ్ల దియాబిను పుళిక్క కందమ్ మున్సిపల్ చైర్మన్ గా నియమితులై రికార్డులకెక్కింది. కేరళలో ఇంత చిన్న వయస్సులో ఈ ఘనత సాధించిన తొలి జెన్-జీగా సంచలనం ఈ అమ్మాయి విశేషం. కేరళలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో పాలా మున్సిపాలిటీలోని 15వ వార్డు నుంచి 21 ఏండ్ల దియా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

...మిగతా 2లో



## అక్క ఆర్టిస్ట్... తమ్ముడు డ్రగ్గిస్ట్

- డ్రగ్స్ కేసులో హీరోయిన్ సోదరుడు
- రకుల్‌ప్రీత్ సింగ్ తమ్ముడి కోసం పోలీసుల వేట

హైదరాబాద్,డిసెంబర్ 27(మనం, ప్రత్యేకప్రతినిధి): డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రత్ సింగ్ పేరు వెలుగులోకి వచ్చింది. గతంలో కూడా రకుల్ సోదరుడు అమన్ డ్రగ్స్ వివాదంలో నిలిచిన విషయం విదితమే. తాజాగా ఆయన మరోసారి డ్రగ్స్ వివాదంలో చిక్కుకున్నారు. ప్రస్తుతం

...మిగతా 2లో

## ప్రభుత్వం డ్రగ్స్ కేసులను సీరియస్‌గా తీస్కుంటలే

- సమర్థులైన అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించాలె
- కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, డిసెంబర్ 28 (మనం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను సీరియస్‌గా పరిగణించడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేవలం పండుగలు, కొత్త సంవత్సర వేడుకల సమయంలో కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారని పేర్కొన్నారు. శనివారం ఆయనిక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గతంలో కేసీఆర్

...మిగతా 2లో



## అల్లు@11

- సంధ్య థియేటర్ తొక్కిసలాటపై ఛార్జిషీట్ దాఖలు
- ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు

2

ఆదివాసీ గూడెం నుంచి

## మహా నగరం వైపు

- అడవి బిడ్డలను ఆధునిక ప్రపంచంతో మమేకం చేయనున్న హైదరాబాద్ విజ్ఞాన యాత్ర
- పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి వినూత్న ఆలోచన
- జ్ఞానంతో మీ బతుకులను, మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి




హైదరాబాద్, డిసెంబర్ 27, మనం బ్యూరో : ఆదివాసీలను ఆధునిక ప్రపంచంతో మమేకం చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. అడవుల్లో పుట్టి పెరిగిన ఆదివాసీ బిడ్డలకు ఆదివాసీ గూడెం నుంచి మహా నగరం వైపు పేరుతో హైదరాబాద్ విజ్ఞాన యాత్ర నిర్వహించనున్నారు. ఇక్కడి చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, నగర జీవన విధానాన్ని చూపించనున్నారు. ఇందులో భాగంగా కుమ్మరికుంట ఆదివాసీలతో

...మిగతా 2లో




## మోసాల బారిన పడొద్దు

'హెచ్1-బీ' వీసాలపై యూఎస్ ఎంబసీ అడ్వైజరీ

వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది.

2

## అత్యధికంగా భారతీయులను బహిష్కరించిన దేశం సౌదీ అరేబియా

- 11 మందిని వెనక్కి పంపిన దేశమిది
- అమెరికా కేవలం 3,800 మందిని మాత్రమే డిపోర్ట్ చేసింది



ఢిల్లీ, డిసెంబర్ 27 : ఇటీవల అమెరికా నుంచి పెద్దఎత్తున భారతీయుల బహిష్కరణలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, ఈ ఏడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసింది ఏ దేశమో తెలుసా.. సౌదీ అరేబియా..! ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ రాజ్యసభకు సమర్పించిన నివేదికతో ఈ విషయం

...మిగతా 2లో



## నగరంలో నేరాలు తగ్గినయ్

- గత ఏడాది కన్నా 15శాతం క్రైం తగ్గుముఖం
- మహిళలు,చిన్నారులపై ఆరుశాతం నేరాలు పెరిగాయి
- 2025లో 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు
- ఈ ఏడాదిలో 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడి

2

మనం Manam



## ఆదివాసీ గూడెం నుంచి మహా నగరం వైపు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి జూపల్లి ముచ్చటించారు. ఆ గ్రామ ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళతామని హామీ ఇచ్చారు. నగరంలోని చారిత్రక, వారసత్వ కట్టడాలు, ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు నగర వాసుల జీవన విధానాన్ని చూపిస్తామని మంత్రి వెల్లడించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించేలా హైదరాబాద్‌లో వారికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటలను కూడా చూపిస్తామని చెప్పారు. మీరు కేవలం అడవికి పరిమితం కాకూడదు, బయటి ప్రపంచాన్ని చూడాలి. జ్ఞానంతో మీ బతుకులను, మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 వసంతాలు గడచినా నేటికీ ఆదివాసి గూడేల్లో దుర్బర పరిస్థితులు కొనసాగడం విచారకరమని మంత్రి పేర్కొన్నారు. ఆదివాసీల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడకపోవడంపై అధికారులతో చర్చించి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి తెలిపారు.

## చరిత్ర సృష్టించిన దియాబిను

(మొదటి పేజీ తరువాయి)

చేసి గెలిచింది. ఆమె తండ్రి, అంకుల్ కూడా ఈ ఎన్నికల్లో గెలుపొందారు. అయితే ఫలితాల తర్వాత ఏ ఒక్క పార్టీకి పూర్తిస్థాయి మెజార్టీ లభించలేదు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ కు 12 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కు 10 స్థానాలు దక్కాయి. స్వతంత్రులు నలుగురు గెలవగా.. అందులో ముగ్గురు దియా కుటుంబానికి చెందినవారే. మరొకరు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మాయా రాహుల్. దాంతో 26 మంది సభ్యులు ఉన్న పాలకమండలిలో స్వతంత్రులే కింగ్ మేకర్స్ అయ్యారు. కొన్ని రోజుల చర్చోపచర్చల తర్వాత దియా కుటుంబం కాంగ్రెస్ కు మద్దతు పలికింది. వీరితో పాటు రెబల్ అభ్యర్థి కూడా హస్తం వైపే మొగ్గు చూపింది. దాంతో దియాకు ఛైర్ పర్సన్‌గా, మాయాను వైస్ ఛైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా దియా మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రణాళికా బద్ధంగా మున్సిపాలిటీలో ప్రాథమిక సదుపాయాలు అందేలా చూస్తాను. నా తండ్రి విజయం సాధించడం ఇది ఐదోసారి. ప్రజల కోసం ఆయన చేస్తోన్న సేవను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. అదే నాకు స్ఫూర్తి' అని చెప్పింది. మద్రాస్ క్రిస్టియన్ కాలేజ్ నుంచి ఇటీవలే ఆర్థికశాస్త్రంలో పట్టా పొందిన దియా ప్రజా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తూనే ఉన్నత విద్యను అభ్యసిస్తానని వెల్లడించారు. ఇదిలాఉంటే.. గతంలో కూడా స్థానిక సంస్థల విషయంలో కేరళ వార్తల్లో నిలిచింది. 2020లో తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా ఆర్యా రాజేంద్రన్ నియమితులయ్యారు. అప్పుడు ఆమె వయసు 21 ఏళ్లే. పిన్న వయసులోనే మేయర్గా ఎన్నికై యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు.

## ఉపాధి హామీ బచావో ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేయడాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. మహాత్ముడి పేరుతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని సీడబ్ల్యూసీ తీర్మానించిందని వెల్లడించారు. దీని కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించిందన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్ముని పేరును తొలగించి ఆయనను అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో పెట్టకుండా కనీసం దీనిపై చర్చ కూడా చేయకుండా ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం పేరు మార్చారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, శనివారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశం సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఈ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్, గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో సీఎం సరదాగా నవ్వుతూ సంభాషించారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతోపాటు పంచాయతీ ఎన్నికల్లో సైతం అత్యధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మధ్య జరిగిన సంభాషణలో సైతం ఈ అంశాలు చర్చకు వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

## అత్యధికంగా భారతీయులను బహిష్కరించిన దేశం సౌదీ అరేబియా

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడైంది. 2025లో దాదాపు 24,600 మంది భారతీయులను 81 దేశాలు స్వదేశానికి పంపించాయి.

**నివేదికలో పొందు పరిచిన డేటా..**

ఈ ఏడాది సౌదీ అరేబియా 11వేల మందికి పైగా భారతీయులను వెనక్కి పంపింది. అమెరికా 3,800 మందిని భారత్‌కు డిపోర్ట్ చేసింది. వీరిలో ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఉన్నారు. మయన్మార్ 1,591, మలేసియా 1,483, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 1,469 మంది భారతీయులను స్వదేశానికి పంపించాయి. సైబర్ ముఠాల్లో చిక్కుకున్న కేసులకు సంబంధించి మయన్మార్ అనేక మందిని భారత్‌కు పంపించింది. వీరిలో ఎక్కువమంది తెలుగువారు ఉన్నట్లు సమాచారం. వీసా కాలపరిమితి తీరడం లేదా అనుమతులు లేకుండా ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో గల్ఫ్ దేశాలు ఎక్కువమంది భారతీయులను డిపోర్ట్ చేశాయి.ఈ బహిష్కరణల్లో విద్యార్థులే ఎక్కువమంది ఉన్నారు. ఈ ఏడాది యూకే 170 మంది, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45 మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి పంపించాయి. అమెరికాలో గత ఐదేళ్లలో ఈసారే అత్యధిక బహిష్కరణలు చోటుచేసుకున్నాయి. ఎక్కువగా వాషింగ్టన్ డీసీ నుంచి 3,414 మంది భారతీయులను డిపోర్ట్ చేసింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసలపై కఠిన చర్యల నేపథ్యంలో భారతీయులను అగ్రరాజ్యం స్వదేశానికి పంపించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సైనిక విమానాల్లో డిపోర్ట్ చేసింది. ఆ సమయంలో వలసదారుల చేతులు, కాళ్లను బంధించి తరలించడంపై తీవ్ర వివాదం రాజుకుంది.

## ప్రభుత్వం డ్రగ్స్ కేసులను సీరియస్‌గా తీస్కుంటలే

ప్రభుత్వ హయంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన డ్రగ్స్ కేసు విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అప్పటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటికి రాకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో స్టేట్‌మెంట్లన్నీ నాటి సీఎస్ సోమేష్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్‌మెంట్లను సోమేష్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదు. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈగిల్ టీం వెంటనే రంగంలోకి దిగి సోమేష్ కుమార్‌ను విచారించాలి.



ఈగల్ టీంలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీ పడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి డ్రగ్స్ కేసు విచారణ బాధ్యతలు అప్పగించాలని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## అల్లు@11

హైదరాబాద్,డిసెంబర్ 27(మనం, ప్రత్యేకప్రతినిధి): గత ఏడాది సంధ్య థియేటర్‌లో పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పోలీసులు ఛార్జిషీట్ పేర్కొనడంతో పాటు మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ముఖ్యంగా ఛార్జిషీట్‌లో సినీ నటుడు అల్లు అర్జున్ పేరును ఏ-11గా చేర్చారు. వీరిలో 14 మంది నిందితులను అరెస్టు చేయగా, ముందస్తు బెయిల్ పొందిన తొమ్మిది మందికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనపై సమగ్రమైన, వివరణాత్మక దర్యాప్తు జరిపామని, మూడు రోజుల క్రితం కోర్టులో ఛార్జీట్ దాఖలు చేశామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించి భద్రతా లోపాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులు, ప్రైవేటు భద్రతా సిబ్బంది మధ్య సమన్వయ లోపమే ఈ దుర్ఘటనకు కారణమని దర్యాప్తులో తేలిందని వెల్లడించారు.

**23 మంది నిందితులు:**

తొక్కిసలాట ఘటన కేసులో నిందితులలో థియేటర్ యజమాని ఆగమతి రామ్ రెడ్డి, భాగస్వామ్యులు ఆగమతి చిన్న రామ్ రెడ్డి, ఎం.సందీప్, ఎం. సుమిత్ (మిట్టు), ఆగమతి వినయ్ కుమార్, ఆగమతి అశుతోష్ రెడ్డి, ఎం.రేణుకా దేవి, ఆగమతి అరుణ రెడ్డిలపై కేసులు నమోదు చేశామన్నారు. అలాగే థియేటర్ మేనేజర్ ఎం. నాగరాజు లోయర్ బాల్కనీ ఇన్‌ఛార్జి గంధకం విజయ్ చందర్‌ల పేర్లు ఉన్నాయని, సినీ హీరో అల్లు అర్జున్ (బన్నీ) ఏ11గా నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ కేసులో అల్లు అర్జున్ మేనేజర్ జోస్యు భట్ల సంతోష్ కుమార్,శరత్ బన్నీ,ఫ్యాన్స్ అసోసియేషన్ ఇన్‌ఛార్జీ తాటిపాముల వినయ్ కుమార్, ఎండీ. పర్వేజ్, ఈవెంట్ ఆర్గనైజర్ తాళ్ల కిరణ్ కుమార్ గౌడ్ , చెరుకు రమేష్ , శ్రీరాముల రాజు , బౌన్సర్లు ఇబ్రహీం మొహమ్మద్ ఫిర్దోష్, ఆజం పాషా (బాబీ), డి. మహేష్, రాజ్ ఆంటోనీ డిమెలో, పెగ్గాపురం సత్యమూర్తిలు వెరసి మొత్తం 23మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో సినీ హీరో అల్లు అర్జున్‌తో పాటు ఆయన మేనేజర్, సిబ్బంది సహా 8 మంది బౌన్సర్లపై అభియోగాలు నమోదు చేశామని, థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్లు నిర్ధారించామని చిక్కడపల్లి ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు.

**ఇది జరిగింది :**

2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల టైంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. దీంతో రేవతి (35) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ (9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. వీరిద్దరూ తీవ్ర గాయాలతో స్ప ృహ తప్పారు. తక్షణమే స్పందిచిన పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసులో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మరుసటి రోజు ఉదయం జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా, డిసెంబర్ 27న రిమాండ్ ముగిసింది. అల్లు అర్జున్‌కు నాంపల్లి న్యాయస్థానం రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. ఇదే ఘటనలో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని కూడా పోలీసులు అరెస్టు చేయగా వారంతా బెయిల్‌పై బయటకు వచ్చారు.

**చికిత్స పొందుతున్న శ్రీతేజ్ :**

ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన శ్రీతేజ్ ఇప్పటికీ చికిత్స పొందుతూనే ఉన్నారు. ఈ ఘటన జరిగి సంవత్సరం అయిన సందర్భంగా ఈ నెల 4న భాస్కర్ కుటుంబానికి అందుతున్న సహాయం, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు వివరించారు. భాస్కర్, ఆయన సోదరుడితో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అల్లు అర్జున్ ముందుకు వచ్చి రూ.2 కోట్లు డిపాజిట్ చేశారని తెలిపారు.

## అక్క ఆర్టిస్ట్... తమ్ముడు డ్రగ్గిస్ట్

(మొదటి పేజీ తరువాయి)

మాసబ్‌ట్యాంక్‌లో పట్టుబడిన డ్రగ్స్ కేసులో రకుల్ తమ్ముడు అమన్ నిందితుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ కేసులో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలిస్తున్నామని తెలిపారు. అమన్ ఇంకెవరికైనా డ్రగ్స్ అమ్మితే పెడ్లర్‌గా కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ఇటీవల మాసబ్ ట్యాంక్ డ్రగ్స్ కేసులో ఇద్దరు ఆఫ్రికన్ మహిళలను అరెస్ట్ చేశామని, వారిని విచారిస్తే రకుల్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కస్టమర్‌గా ఉన్నట్లు తేలిందన్నారు. అయితే అమన్ ప్రీత్ సింగ్ హైదరాబాద్ నగరంలో ఇప్పటి వరకు ఐదు సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు తేలిందన్నారు. నైజీరియన్లు ముంబై నుంచి డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించామని, ఈ కేసులో అమన్ ప్రీత్‌సింగ్ పరారీలో ఉన్నాడని అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తోందన్నారు. ఈ నెల 19న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విలను అరెస్ట్ చేశామని, వారిని విచారించగా అమన్ ప్రీత్‌సింగ్ పేరు బయటకు వచ్చిందన్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన నిందితుల నుంచి ఈగల్ టీమ్ 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుందని తెలిపారు. గత సంవత్సరం కూడా అమన్ ప్రీత్‌సింగ్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడని, తాజాగా నమోదైన కేసులో అమన్ ప్రీత్‌సింగ్‌తో పాటు మరో ముగ్గురు ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని వెస్ట్‌జోన్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

## మోసాల బారిన పడొద్దు

ఢిల్లీ, డిసెంబర్ 27: వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక ప్రక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

## నగరంలో నేరాలు తగ్గినయ్

హైదరాబాద్,డిసెంబర్ 27(మనం, ప్రత్యేక ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని సీపీ కమిషనర్ సజ్జనార్ స్పష్టంచేశారు. ఈక్రమంలో హైదరాబాద్ నగరంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం సీపీ నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నేరాల సంఖ్య 15% తగ్గాయని, మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది 176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయని, అలాగే 166 కిడ్నాప్ కేసులు, 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**పెట్రోలింగ్ :**

హైదరాబాద్‌లోని గల్లీ గల్లీలో పోలీసులు చాలా గట్టిగా నిఘా సారిస్తున్నారని, కాలనీలో సైతం పెట్రోలింగ్ చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని సీపీ అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో నెలకొందన్నారు. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారని తెలిపారు. సైబర్ క్రైమ్ పై అవేర్నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని, సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేస్తున్నాయన్నారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని అరెస్టు చేశామని వివరించారు.

సైబర్ నేరాలపై అవగాహన :

సైబర్ నేరాలపై ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి సైబర్ క్రైంపై అవేర్నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని, హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉందని సీపీ తెలిపారు. అత్యాశకు ఒక హద్దు ఉండదని అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారన్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దని సూచించారు. ఇప్పటికే ఈ ఏడాది 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది. ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు చేసి ఆరున్నర కోట్ల రూపాయల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**కొత్త వింగ్ :**

హైదరాబాద్ నగరంలో రాబోయే రోజుల్లో ఎన్డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నామని, ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామని సీపీ అన్నారు. నానాటికీ పెరిగిపోతున్న జనాభా కారణంగా రోడ్డు ప్రమాదాలు సైతం పెరుగుతున్నాయని, అయితే ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్నెస్ చేపడుతున్నామని, ఈ క్రమంలో ఈ ఏడాది 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నామని, వేడకలు ప్రశాంతంగా జరిగేందుకు హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశామని, .. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నామన్నారు.

**సహకరించండి :**

ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని సీపీ కోరారు. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నామని, సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టగా దాదాపు రూ. 30 కోట్లు రికవరీ చేశామన్నారు.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా అవుతోందని, ఏది అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుందన్నారు. ఇందుకోసం ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ పోలీసుల సమిష్టి కృషి వల్ల దేశవ్యాప్తంగా నెంబర్ వన్ పోలీసుగా మంచి పేరుగాంచిందన్నారు. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావని, భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

## అక్రిడిటేషన్ కార్డులపై.. సర్కార్‌ది దుర్మార్గమైన చర్య

- జర్నలిస్టుల అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నాం..
- సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులతో పోల్చడం దారుణం
- జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు
- అసెంబ్లీలో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం : హరీశ్‌రావు

హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన జీవో 252ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శనివారం డెస్క్ జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. అన్ని జిల్లాల్లోని కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించిన తర్వాత కలెక్టరేట్ల వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు జర్నలిస్ట్‌ను అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ



ఆందోళనలు చేస్తున్న జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా కేసీఆర్ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని పేర్కొన్నారు. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం అని ఆయన మండిపడ్డారు. డెస్క్ జర్నలిస్టులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం అని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుందన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని హరీశ్‌రావు వెల్లడించారు.

## ఆస్తుల వివరాలు వెల్లడించాల్సిందే

ఢిల్లీ, డిసెంబర్ 27 : నిర్దేశిత గడువు లోపల తమ ఆస్తుల వివరాలు (ఇమ్మొవబుల్ ప్రాపర్టీ రిటరన్స్ -ఐపీఆర్) సమర్పించాల్సిందేనని ఐఏఎస్ ఆఫీసర్లకు కేంద్రం హెచ్చరించింది. లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించిన ఆస్తుల వివరాలను తప్పనిసరిగా జనవరి 31, 2026లోపు ఆన్ లైన్ మాడ్యూల్లో సమర్పించాలని స్పష్టం చేసింది. డిసెంబర్ 23, 2025న డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం సమర్పించాలని, గడువు తర్వాత ఆన్లైన్ మాడ్యూల్ ఆటోమేటిక్గా మూసివేయబడుతుందని తెలిపింది. ఈ గడువులోగా వివరాలు సమర్పించని అధికారులకు విజిలెన్స్ క్లియరెన్స్ నిరాకరణ, ప్రమోషన్లు నిలిపివేయడం, క్రమశిక్షణ రాహిత్యం వంటి కఠిన చర్యలు తప్పవని కేంద్రం హెచ్చరించింది. గతంలో ఆన్లైన్ ఫైలింగ్ పెరిగినప్పటికీ, ఇకపై గడువును కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేసింది.

## వెకిలి మాటలు వద్దు.. ఇక మానేయ్?

- ఎన్ఆర్ఐలపై అంతా చులకనేందుకు?
- ఎన్ఆర్ఐలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి?
- బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షుడు రవి రేతినేని

హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షుడు రవి రేతినేని ఆరోపించారు. తన బాషా, ఇతరులని అవమానించే ధోరణితో రాష్ట్ర పరువును తీస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నో సందర్భాలల్లో రేవంత్ రెడ్డి ఎన్ఆర్ఐలను చులకన అభిప్రాయంతో మాట్లాడడం, అవమానించడం ఎన్ఆర్ఐల మనోభావాల్ని కించపరచడం ఎన్ఆర్ఐల సమాజాన్ని తీవ్రంగా బాధిస్తుందని పేర్కొన్నారు. బతుకుదెరువుకు వివిధ దేశాలకు వెళ్లిన తెలంగాణ బిడ్డలు తమ రోజు వారి ఇంటి పనులు వారు చేసుకోవడం సహజ పరిణామమని గుర్తు చేశారు. అదేదో అవమానకరమైన పని లాగ చిత్రకరించి ఎగతాళి చెయ్యడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా వెకిలి మాటలు మానేసి, ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి లాగ ఓటుకు నోటుకు సంచులు మోసి ఎన్ఆర్ఐలుగా ఎవరు స్థిరపడలేదని, వారి కష్టంతో వారు బతుకుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డికి మద్దతిచ్చే ఎన్ఆర్ఐలు సైతం ఆలోచించుకోవాలని సూచించారు. లేకుంటే సీఎంగా గౌరవం ఉండదని అన్నారు. తెలంగాణ గడ్డ అంటేనే ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చే గడ్డ. మన ఆత్మగౌరవాన్ని అవమానించే పరిస్థితి వస్తే ఎవరిని ఉపేక్షించేది ఉండదని,రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకొని పాలనపై శ్రద్ధ పెట్టాలని రవి రేతినేని సూచించారు. పద్ధతి మార్చుకో అవమానిస్తే, ఎన్ఆర్ఐలంతా సంఘటితమై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# టిప్పర్ ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ప్రమాదంలో 22 మంది ప్రయాణికులకు గాయాలు

### కంది ఎన్ హెచ్ 65 పై వద్ద ప్రమాదం



**సంగారెడ్డి డిసెంబర్ 26(మనం న్యూస్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎన్ హెచ్ 65 వద్ద శనివారం సాయంత్రం ఆగి ఉన్న టిప్పర్ లారీని మెదక్ నుండి పటాన్చెరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో 22 మందికి స్వల్ప గాయాలు బయటపడ్డారు క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు..బస్సులో సుమారు 60 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం అయితే ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు అరగంట ముందే శివంపేట వద్ద స్కూటీని ఢీకొట్టాడని ప్రయాణికులు తెలిపారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయటపడడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నిర్లక్ష్యంగా బస్సు నడిపిన డ్రైవర్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# గంగన్నగూడెం ప్రజల దశాబ్దాల కల సాకారం



- **వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం**

**కొందుర్గు, డిసెంబర్ 27:(మనం న్యూస్)** గంగన్నగూడెం గ్రామస్తుల దశాబ్దాల నాటి కల ఎట్టకేలకు సాకారమవుతోంది. ఏటా వర్షాకాలంలో వాగు దాటలేక, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను గుర్తించిన గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు.

**సమస్యకు శాశ్వత పరిష్కారం**

గత కొన్నేళ్లుగా వర్షాకాలం వస్తే చాలు, ఈ ప్రాంత ప్రజలు నరకయాతన అనుభవించేవారు. చిన్నపాటి వర్షానికే వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయి, విద్యార్థులు, రోగులు మరియు రైతులు తీవ్ర అవస్థలు పడేవారు. కొత్తగా సర్పంచ్గా బాధ్యతలు చేపట్టిన విక్రమ్ రెడ్డి, ఈ సమస్యను మొదటి ప్రాధాన్యతగా తీసుకున్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో నిధుల మంజూరు**

సర్పంచ్ విక్రమ్ రెడ్డి ప్రత్యేక చొరవతో షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నేడు పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి.

**సంతోషంలో గ్రామస్తులు**

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, 'ప్రతి వర్షాకాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటేవాళ్లం. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ విక్రమ్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే శంకర్ మా కష్టాలను గుర్తించి బ్రిడ్జి నిర్మిస్తుండటం చాలా సంతోషంగా ఉంది' అని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభం

## విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలి




**చిగురుమామిడి, డిసెంబర్ 27(మనం న్యూస్):** చిగురు మామిడి మండలంలోని సుందరగిరి,జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుస్నాబాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించనున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన, మూఢనమ్మకాలు మరియు సామాజిక దురాచారాల నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం లక్ష్యాలను వివరించారు. ఎన్ఎస్ఎస్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు కలిగే సామాజిక, వ్యక్తిత్వ వికాస ప్రయోజనాలను తెలియజేశారు. వాలంటీర్లను ఉత్తేజపరచేందుకు వారు ఆలపించిన గానం సభను ఆకట్టుకుంది.

కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. మండల విద్యాధికారి వోజ్జల పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ ద్వారా మనో వికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. గ్రామ వైద్యాధికారిణి నిహారిక గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరించి, వాటిపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించనున్న శిబిర కార్యక్రమాల వివరాలను తెలిపారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాలరాజు వాలంటీర్లతో గ్రామాభివృద్ధి, సమాజ శ్రేయస్సుకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నగర పోలీసులకు అమెరికన్ సీఈవో ధన్యవాదాలు

**హైదరాబాద్,డిసెంబర్ 27(మనం,ప్రత్యేకప్రతినిధి):** హైదరాబాద్ నగర పోలీసులకు అమెరికన్ కంపెనీ సీఈవో ధన్యవాదాలు తెలిపాడు. క్రిప్టో కరెన్సీ సంస్థ కాయిన్‌బేస్‌పై జరిగిన భారీ హ్యాకింగ్ కేసులో నిందితుడిని అరెస్టు చేయడంపై అమెరికన్ సీఈఓ బ్రియాన్ ఆర్మ్‌స్ట్రాంగ్ హైదరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో కాయిన్‌బేస్ సంస్థపై సైబర్ దాడి జరిగింది. కస్టమర్ల డేటా దొంగిలించేందుకు హ్యాకర్లు యూఎస్ వెలుపల ఉన్న ఇదే సంస్థకు చెందిన వ్యక్తులకు లంచాలు ఇచ్చారు. ఈ ఘటన వల్ల సుమారు 400 మిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లి ఉండొచ్చని సంస్థ అంచనా వేసింది.అయితే నిందితులకు కఠిన శిక్ష పడేలా చేసే దర్యాప్తు సంస్థలతో కలిసి పనిచేస్తామని కాయిన్‌బేస్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో భారతదేశంలో ఈ నేరంతో లింక్ ఉన్న ఓ మాజీ ఏజెంట్‌ను హైదరాబాద్ నగర పోలీసులు అరెస్ట్ చేయడంతో అమెరికన్ సీఈఓ బ్రియాన్ ఆర్మ్‌స్ట్రాంగ్ నగర పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హ్యాకర్లకు సహకరించిన వారందరికీ ఇదే గతి పడుతుంది'' అని ట్వీట్ చేసారు.

# జీవో 252ను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా

- **టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేత**
- **అక్రిడిటేషన్ కార్డులను తగ్గిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్**






**రంగారెడ్డి డిసెంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం సమాచార శాఖ ఇటీవల విడుదల చేసిన జీవో 252 ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డు అయిన అక్రిడిటేషన్ కార్డ్ లు భారీ సంఖ్యలు తగ్గే ప్రమాదం ఉందని, వెంటనే జీవో 252 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై జీవో 252 కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టను నినాదాలు చేశారు. ధర్నా అనంతరం మీడియాతో టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కార్డులు జారీ చేయకపోగా ఉన్న కార్డులను కోత విధించే విధంగా జీవో 252 విడుదల చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమంలో భాగస్వాములైన జర్నలిస్టులకు నేడు అవమానం ఎదురవడం దురదృష్టకరమని అన్నారు. లక్ష జనాభా కు ఒక కార్డు చొప్పున హైదరాబాద్ అర్బన్ ఏరియాలో ఉన్న అతిపెద్ద నియోజకవర్గాలలో కేవలం ఒకే కార్డుతో జర్నలిస్టులు ఏ విధంగా న్యాయం పొందుతారో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించిన అల్లం నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విధివిధానాలను రూపొందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా 23 వేల అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయించారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం 100 కోట్ల బడ్జెట్ను అసెంబ్లీ లో ప్రకటింప చేసి 42 కోట్ల రూపాయల నిధులను మీడియా అకాడమీ అకౌంట్లో జమ చేసిన చరిత్ర అల్లం నారాయణ గారిదని అన్నారు. హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు సాధించిన చరిత్ర అల్లం నారాయణ గారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న టి యు డబ్ల్యూ జే నాయకత్వాన్నిదని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలు తీసుకు రాకపోగా ఉన్న అక్రిడేషన్ లను కూడా కోత పెట్టి విధంగా జీవో తీసుకురావడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు యూనియన్ నాయకులమని చెప్పుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన పదవికి రాజీనామా చేసి జర్నలిస్టుల పక్షాన పోరాటానికి కలిసి రావాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయాలని చూస్తే ఏ ప్రభుత్వానికైనా వ్యతిరేకంగా పోరాటం చేయడానికి టీయూడబ్ల్యూజే సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైల్ల విట్టల్ రెడ్డి , టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేష్, రాష్ట్ర నాయకులు చందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, పల్లె వెంకన్న, ఈర్ల చంద్రం, సత్యనారాయణ, ఉప్పరి రమేష్ సాగర్, కృష్ణ, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు చిత్రం సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో చిలుక ఉపేందర్ రెడ్డి



**రంగారెడ్డి డిసెంబర్ 27(మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో హోంమతలపల్లి గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు ఘంటా స్వామి కొలుకులపల్లి గణేష్ కుమారులు ఘంటా స్వామి శశాంక్, కన్నె స్వామి ఆదిత్య ల ఆధ్వర్యంలో గురు స్వామి కాసోజు శ్రీశైలం చారి సమక్షంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహా పడి పూజతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప స్వామి నామస్మరణ, శరణుఘోషతో మార్మోగింది, హరిహర పుత్ర అయ్యప్ప మహపడి పూజను మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో మంగళ హారతినీ ఘనంగా నిర్వహించారు. నర్సింగి నర్సింగ్ రావ్ గురు స్వామి భజన బృందం వారి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. వందలాది మంది భక్తులు భజనలు, కోలాటాలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి మాజీ చైర్మెన్ జగిని రమేష్ గుప్తా, పెద్దవూర సైదులు, కుర్మాల శ్రీనివాస్, అంజి, నగేష్, లక్ష్మయ్య, వెంకట్, పాండు, మహేష్, స్వాములు గోవింద్ మల్లేష్, పగడాల వెంకటేష్, శ్రీను, శ్యామ్, కామోజీ రవి, ఆంజనేయులు గౌడ్, కామోజీ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సెలబ్రేషన్ బైబిల్ క్విజ్ కార్యక్రమంలో మల్ రెడ్డి రంగారెడ్డి




**తుర్కయంజాల్ డిసెంబర్ 27 (మనం న్యూస్):** తుర్కయంజాల్ ఎంబి ఫీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్రిస్మస్ సెలబ్రేషన్ బైబిల్ క్విజ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని బహుమతులు అందజేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధనరాజ్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు



**తుర్కయంజాల్ డిసెంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఉద్యమకారులు శనివారం తొర్రూరు క్యాంప్ ఆఫీస్ వద్ద ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారులకు ఇచ్చిన హామీల పైన మాట్లాడవలసిందిగా కోరుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రేపు జరగబోయే 29 వ తేదీ రోజున శీతాకాల సమావేశం జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉద్యమకారుల గురించి వివరించాలని తెలియజేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతౌ యాదిరెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షు జెనిగె విష్ణువర్ధన్, మాట్లాడుతూ, అమరవీరుల బలిదానాలతో తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలు, ఎన్నో త్యాగాల తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారు లను పూర్తిగా విస్మరించింది. ఉద్యమకారుల ఆకాంక్షను తుంగలో తొక్కడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలాన్ని, పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని 6 గ్యారంటీ హామీలతో హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమకారులు ముఖ్యభూమికను పోషించడం అయింది. మీరు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలియజేస్తున్నాము. ఉద్యమకారులు గత 20 సంవత్సరాల నుండి ఇల్లు వాకిలి, భార్య పిల్లలను విడిచిపెట్టి ఉద్యమంలోకి అంకితమైనాము.2001నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పాటుపడితే ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారులు, కవులు కళాకారుల పరిస్థితి దీనంగా ఉన్నది. కావున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీను 250. చదరపు గజాల స్థలం గురించి ఈ శీతాకాల సమావేశంలో మాట్లాడలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్కారాం ముదిరాజ్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఇదర్ హై కార్.. ఉదర్ సబ్ బేకార్

- **తిరుగుబాటు మొదలైంది**
- **రేవంత్‌రెడ్డికి ఒక్క భాషే వచ్చు.. నా(మా)కు మూడు భాషలొస్తాయ్ ? : కేటీఆర్..**

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** ముఖ్యమంత్రి మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకం : కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మా పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు. ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు. అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు. అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ, తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు. కాగా, శనివారం నాడు మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్ రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. 'అయనేదో అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయ్యిండు. అయినప్పుడు సంతోషంగా ఉండొచ్చుగదా..? తెల్లారి లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, మనమీదే ఏడుసుడు తప్ప చేసిందేం లేదు. కొన్ని రోజులు కాళేశ్వరం అంటడు.

కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఉ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు. 'ఈయన (సీఎం) తులం బంగారం ఇచ్చే బాపతుగాదు.. అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకం.

ఈ సంగతి నేను ఎప్పుడో చెప్పిన ఆడబిడ్డలకు. ఇయ్యాల గదే పరిస్థితి కనబడుతున్నది. ఈయన తీరుతో ప్రజలు.. 'పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలె.. 'ఇదర్ హై కార్.. ఉదర్ సబ్ భేకార్'. కారు గుర్తు చూడాలె. ఓటెయ్యాలె. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలె' అని చెప్పారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు...దానిని కాపాడుకోవాలె

## టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 27(మనం బ్యూరో):** విశాఖ స్టీల్ ఆంధ్రుల హక్కు అనీ...దానిని కాపాడుకోవాలని టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి పిలుపుని చ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 20 మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపించండి....ప్రైవేటీకరణ ఆగుతది అని పేర్కొన్నారు. శనివారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.14 వేల కోట్లతో ఇందిరా గాంధీ ప్రారంభించిన విశాఖ ఉక్కు కర్మాగారం ఇప్పుడు రూ.2.50 లక్షల కోట్ల సంప దకు చేరిందన్నారు. విలువైన విశాఖ ఉక్కుపై మోడీ కన్ను పడిందనీ, దురుద్దేశంతో ఎవరికో కట్టబెట్టాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటంలో మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం చంద్రబాబు విఫ లమయ్యారని విమర్శించారు. మోడీకి సన్నిహితంగా ఉండే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విశాఖకు వెళ్లి కార్మికులను కలిసినా ఫలితం లేదని పేర్కొన్నారు. ఏపీలో ఇంత మంది నాయకులు ఉండీ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడలేరా ? జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ పార్టీల ఎంపీలు ఉక్కు కర్మాగారం కోసం పోరాటం చేసి కాపాడుకోవాలని సూచించార. ఉద్యమం సమయంలో నేను ఒక్కడినే విభజన చేయ కండి అని చెప్పాను...అందుకే ఏపీలో మాట్లా డేందుకు నాకు పూర్తి హక్కులు ఉన్నాయని స్పష్టం చేశారు. నేను విలువలతో కూడిన రాజకీయాలు చేస్తా నాకు ఏపీ అభివృద్ధి కూడా ముఖ్యమని చెప్పారు. కేసీ ఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నాడు, జగన్ కేసీ ఆర్ ఇంటికి వచ్చి కోడి కూర తిన్నాడు మా సీఎం రేవంత్ రెడ్డి అంత దిగజారి వ్యవహరించడని ఈ సందర్భంగా జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

## ఒత్తిడిలో ప్రజల జీవితం

అత్యంత దుర్భరమైనది-
అత్యవసరాలే భారమయ్యే ఈ కాలం
అన్నం, నూనె, కూరగాయ
ఇవే ఇప్పుడు ప్రశ్నలయ్యాయి

ధరల ఒత్తిడిలో
రోజువారీ జీవితం నలుగుతోంది
జీతం అదే,
ఖర్చు మాత్రం ఆగదు
బజారు బాటలో
ప్రజల సహనం తూకం
తల్లి వంటలో భద్రత తగ్గింది

పిల్లల కలల్లో ధైర్యం మసకబారింది
అత్యవసరమే అందుబాటులో లేకపోతే-
ఈ ప్రజల బతుకు
ఏ దారి వెతుక్కోవాలి?
ధరల నియంత్రణ కేవలం నియమం కాదు
ప్రజల బతుకును కాపాడే అత్యవసర చర్య

**- డా. కృష్ణ కుమార్ వేపకొమ్మ**

## ఆ 'సంతృప్తి'!

ఉన్న దానితో
తృప్తి పడక
నాకేదో కావాలి
ఇంకేదో రావాలి
అనే నైజం!
మన దగ్గర ఉన్నది
ఎంత గొప్పదైన సరే చిన్నచూపు!
లేనిది నిజానికి గొప్పది కాకున్నా
అది ఉండి ఉంటే నేను ఏదో
చేసేయగలిగే వాడిని అనే
ఒక తెలియని ధీమా!!
నిజానికి ఏదైనా ఒకటే
కానీ..
లేనిదే నచ్చుతుంది!
ఉన్నది నచ్చదు!
చులకన
నిజానికి అది కూడా లేని వారు ఎందరో!?
అది గుర్తిస్తే చాలు
ఆత్మ సంతృప్తి మిగులుతుంది!!

**- ఏడుకొండలు కళ్ళేపల్లి**
9490832338

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# రైతు బతుకులు బాగు పడేదెప్పుడు



వ్యవసాయ విధానాలను రూపొందించడంలో, రైతుల సాధికారతలో కీలక పాత్ర పోషించిన చౌదరి చరణ్ సింగ్ గౌరవార్థం భారత ప్రభుత్వం 2001లో తొలిసారిగా కిసాన్ దివస్‌ను డిసెంబర్ 23 నాడు నిర్వహించింది. గ్రామీణ భారతదేశం సవాళ్లపై అవగాహనకు ప్రసిద్ధి చెందిన సింగ్ రైతుల జీవితాలను మెరుగుపరచడానికి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి అనేక విధానాలను ప్రవేశపెట్టారు. గ్రామీణ సమాజాల సాధికారత, స్వావలంబన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని విశ్వసించారు. రైతుల జీవితాలను మెరుగుపరచడానికి అలుపెరగని కృషికి పేరుగాంచిన భారతదేశంలో భూసంస్కరణలు, గ్రామీణ రుణ ఉపశమనంలో కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనను 'ఛాంపియన్ ఆఫ్ ఇండియాస్ ఫార్మర్స్' అని పిలుస్తారు.

రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. రైతులు జాతికి ఆత్మ. అందరి కడుపులు నింపేవాడు. వ్యవసాయం తప్ప ఇంకో పని తెలియనివాడు. తన కష్టాన్ని మాత్రమే నమ్ముకున్నోడు. నిత్య కృషీవలుడు. పండించడం మాత్రమే తెలిసినోడు. చలైనా, ఎండైనా, వర్షమైనా రైతుకు ఒక్కటే ! కాలంతో పనిలేకుండా తన పొలంలో విత్తడం, దున్నడం, కోయడం చేసుకుంటాడు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహారవసరాలు తీర్చే వ్యవసాయం గ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం వినియోగించ బడుతున్నది. ఉపాధి, ఉత్పత్తి పరంగా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది. యాభై ఎనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలో నివసిస్తున్న 72.8% మంది జనాభాలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఏభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో ఏభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. వ్యవసాయం ఆహార పరిశ్రమల ముడిపదార్థాలకు మూలం. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయం సహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం.

వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగా ఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవననాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారడం, నాణ్యమైన విత్తనాల కొరత, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారమే! 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతి ఆయోగ్ తెలిపింది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతంమే ఆధారం. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. అతివృష్టి, అనావృష్టి , పంట ఉత్పత్తిపై ప్రభావం చూపి ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతో సహా



భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదే పదే సాగుచేయడం వల్ల నేల పోషకాలును కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి.

పంట పెట్టుబడికి రైతులు అధిక వడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధిక ఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలా మంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరువు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చే ఆదాయంలో కొంత భాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ స్వంత వ్యవసాయ కమతాలు కలిగి ఉండరు. ఇంకొక పెద్ద రైతు దగ్గర వ్యవసాయ క్షేత్రాన్ని కౌలుకు తీసుకుంటారు. పంట సరిగా పండకపోతే వీరు మరింత పేదరికంలోనికి నెట్టబడుతున్నారు.

సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి.

వ్యవసాయ పనితీరును మెరుగు పరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈ సవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతు అటు ప్రభుత్వాలు వ్యవసాయానికి రెండు చక్రాల్లాంటి వారు. రైతులు నేల క్షీణతను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్దతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్దతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి.

తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటి కప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ప్రతీ రాష్ట్రంలో రైతులు ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి.

భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.

**- జనక మోహన రావు దుంగ**
8247045230

# చలి కాచుకుంటున్న రాజకీయాలు?




తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఈ మధ్య కాలంలో ప్రజల సమస్యల చర్చల నుంచి దారితప్పి, వ్యక్తిగత-ఆరోపణల మంటల్లో చలి కాచుకుంటున్నట్లుగా కనిపిస్తున్నాయి. అధికార-ప్రతిపక్షాల మధ్య సాగుతున్న మాటల మోత ప్రజా సమస్యలను పక్కకు నెట్టేస్తోంది. శాసనసభ నుంచి సభల వేదికల వరకూ, మీడియా మైకుల నుంచి సోషల్ మీడియా పోస్టుల వరకూ వినిపిస్తున్నది ప్రజా సంక్షేమంపై చర్చ కాదు-వ్యక్తిగత దూషణల ప్రతిధ్వని మాత్రమే.

రాజకీయ ప్రత్యర్థిత్వం ప్రజాస్వామ్యానికి అవసరమే. కానీ అది విధానాలపైన, అభివృద్ధి దిశలపైన, ప్రజల జీవన ప్రమాణాలపైన ఉండాలి. వ్యక్తులపై కక్షపూరిత వ్యాఖ్యలుగా మారినప్పుడు అది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా మారుతుంది. మాటల రాజకీయాలు ప్రజలలో విసుగును, నిరాశను పెంచుతున్నాయన్నది నేటి వాస్తవం.అధికారం శాశ్వతమన్న భ్రమ అధికారంలో ఉన్నామన్న ధీమా అహంకారంగా మారినప్పుడు ప్రజలతో పాలకుల మధ్య దూరం పెరుగుతుంది. అధికారం శాశ్వతమన్న భావన చరిత్రకు విరుద్ధం. ప్రజల మద్దతు ఉన్నంతవరకే అధికార పీఠం నిలుస్తుంది. ఈ సత్యాన్ని మరిచిన ప్రతిసారి రాజకీయ పతనం తప్పలేదు. నిన్నటి పాలకులు నేటి ప్రతిపక్షంగా మారిన ఉదాహరణలు దేశ చరిత్రలో కోకొల్లలు. ప్రజలే నిజమైన అధికారం- ఈ మూలసూత్రాన్ని విస్మరించిన పాలన ఎక్కువ కాలం నిలబడదు. వ్యక్తిగత విమర్శల రాజకీయాలంటే - ప్రజలకు విసుగు. విమర్శ ప్రజాస్వామ్యానికి ప్రాణం. కానీ అది నిర్మాణాత్మకంగా ఉన్నప్పుడే ప్రయోజనం ఉంటుంది.

వ్యక్తిగత దూషణలు, తలపొగరు వ్యాఖ్యలు రాజకీయ ఉష్ణోగ్రతను పెంచుతాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనాన్ని అందించవు. ఓటు వేసిన ప్రజల జీవన సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ లాభాల కోసం చేసే విమర్శలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయి. మాటలు పదునెక్కిన కొద్దీ సమస్యలు మసకబారు తున్నాయన్నది ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. అప్పుల భారం పెరుగుతోంది. నిరుద్యోగం యువతను నిరాశలోకి నెట్టుతోంది. నిత్యావసరాల ధరల పెరుగుదల సామాన్యుడి జేబును ఖాళీ చేస్తోంది. గ్రామీణ-పట్టణ వ్యత్యాసాలు, మౌలిక వసతుల లోపాలు ప్రజలను వెంటాడుతున్నాయి. రైతు ఆదాయం, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు- ఇవన్నీ సమాధానాలు కోరుతున్న ప్రశ్నలు. ఈ సమస్యలపై సమిష్టి పరిష్కా రాలు అవసరమైన వేళ, రాజకీయ ఆరోపణలే ముందుకు రావడం ప్రజలకు నిరాశనే మిగుల్చు తోంది. ప్రజలు ఇప్పుడు నాయకుల మాటలను కాదు, వారి పనితనాన్ని గమనిస్తున్నారు. హామీలకు బదులు అమలు కావాలి. ప్రకటనలకు బదులు ఫలితాలు కనిపించాలి. పాలనలో పారదర్శకత, బాధ్యత, నిజాయితీ ఉంటేనే ప్రజల విశ్వాసం నిలుస్తుంది. ప్రజాతీర్పు పవిత్రమైనది; దాన్ని గౌరవించడం మాటలతో కాదు- ఆచరణ తోనే సాధ్యం. ప్రజల జీవితాల్లో మార్పు కనిపించి నప్పుడే నాయకత్వానికి అర్థం ఉంటుంది.

ప్రజాస్వామ్యంలో ప్రజలు మౌనంగా ఉన్నారని అజ్ఞానం అనుకోవద్దు. ఓటు అనే వజ్రాయుధంతో రాజరికాన్నే పాతరేసిన చరిత్ర ఉంది. ఓటే ప్రజా పాలనకు ప్రతీక. అదే నాయకుడిని నిలబెడు తుంది, గెలిపిస్తుంది. అవసరమైతే పడగొడు తుంది కూడా. రాజకీయ అహంకారానికి తగిన గుణపాఠం చెప్పే శక్తి ఓటు బాక్సుకే ఉంది. అధికారం అయినా, ప్రతిపక్షం అయినా-ప్రజల తీర్పుకు అతీతులు కారు. రాజకీయాలు ప్రజలపై పెత్తనం చేసేందుకు కాదు, ప్రజలకు సేవ చేసేందుకు అనే సత్యాన్ని పాలకులు మరచిపోవద్దు. మాటల రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయి. ప్రజాసంక్షేమ రాజకీయాలే దాన్ని బలోపేతం చేస్తాయి. అభివృద్ధి నినాదాల్లో కాదు-ప్రజల జీవితాల్లో మార్పుగా కనిపించాలి. పాలన ప్రకటనల్లో కాదు-పనితనంలో ప్రతిఫలించాలి. ఈ సత్యాన్ని ప్రజలు మరచిపోరు. మాటల మోత ఆగకపోతే ప్రజాతీర్పు నిర్దాక్షిణ్యంగా ఉంటుంది. అప్పుడు సమాధానం వేదికలపై కాదు- ఓటుబాక్సు వద్దే లభిస్తుంది సుమా!

**- మేదాజీ**

# జగమెరిగిన మిమిక్రీ వేణుమాధవ్

భారత్‌లో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు, ఎంతో మంది ప్రముఖుల గొంతులను సునాయాసంగా, యథాతథంగా అనుకరించేవాడు. భారత్‌లో అనుకరించి నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐరాస ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు.

ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన తెలంగాణ గర్వించ దగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నాడు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లీష్ ఉచ్చారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచుకుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి.

చిన్నతనంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు. తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. 1953లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కేంద్రప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది.

విశ్వనాథ సత్యనారాయణ, సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఈయనకు అంకితమిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె.ఎన్.టి.యు, కాకతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నాడు. తిరుపతిలో ఈయనకు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు.

నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణంలోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు.పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వడ్డాది సుబ్బారాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించాడు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవాడు. అలా మొదలయ్యింది అయన మిమిక్రీ ప్రస్థానం.

1950లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్‌కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేషాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్



నోట్స్‌తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానంద భరితులై 'యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్' అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953లో ప్రభుత్వ పాఠశాల (జిసిఎస్స్కూలుహనుమకొండ)లో ఉపాధ్యాయుడిగా ప్రవేశించి, ధర్మసాగరం, హనుమకొండలోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నతపాఠశాల,జనగామ,శంభునిపేట పాఠశాలల్లో పనిచేశారు.

తొలి ప్రదర్శన 1947లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్‌లో బలరాజ సహానీ గారి అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవిందరాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసిరాజు గారల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లోసర్వేపల్లి రాధాకృష్ణన్, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు.

ఆస్ట్రేలియా, ఫిజీ దీవులు-1965, సింగపూర్,మలేషియా -1968, పశ్చిమజర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనెడా, లెబనాన్ -1971, ఐక్యరాజ్య సమితిలో ప్రదర్శన-1971, సింగపూర్, మలేషియా-1975,అమెరికా,కెనెడా-1976, దక్షిణాఫ్రికా, మారిషస్, సీషెల్స్-1976, సింగపూర్, మలేషియా -1977, అమెరికా, కెనెడా -1982, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్-1987, మారిషస్-1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చాడు.

వేణుమాధవ్ గారు నిర్వహించిన పదవుల్లో ఎం.ఎల్.సీ ఎఫ్.డీ.సీ డైరెక్టర్ 1972-78, సంగీత నాటక అకాడమీ సభ్యుడు 1976- 77, సౌత్ జోన్ కల్చరల్ కమిటీ1974-78, తంజావూరు సభ్యుడు,1993-94, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా 1993-96టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు, 1993-96రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు, 1972-75ఎ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు,1974-78 రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు , 1975-76 ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడిగా తదితర పదవులు నిర్వహించాడు.

ధ్వన్యనుకరణసామ్రాట్, మిమిక్రీసామ్రాట్,ధ్వన్యనుకరణ చక్రవర్తి, కళాసరస్వతి, స్వర్‌కే రాజా, ధ్వన్యనుకరణ ప్రవీణ, ధ్వన్యనుకరణ కళానిధి, మిమిక్రీరత్న, విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977 ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి కళా ప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వ విద్యాలయం, 1992 కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మగౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు - 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయ బడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌరసన్మానం జరిగాయి.

పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. 'నేరెళ్ళ వేణు మాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టినరోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులకు పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు.

2017లో నేరెళ్ల వేణుమాధవ్ పేరుతో పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది. ఆయన పుట్టినరోజైన డిసెంబర్ 28వ తేదీని తెలుగు రాష్ట్రాల్లో 'మిమిక్రీ డే'గా జరుపుకుంటారు.

**డిసెంబర్ 28 నేరెళ్ల వేణుమాధవ్ జయంతి**

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494



# జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి

- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల డిసెంబర్ 27( మనం ప్రతినిధి ):: జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ( డి ఎమ్ అండ్ హెచ్ ఓ ) శనివారం ఉదయం హఠాత్తుగా మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకుల శ్రీనివాస్ నివాసాన్ని సందర్శించి అయన పార్థివ దేహానికి పూలతో నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వైద్య మరియు ఆరోగ్య శాఖ రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మరణం వైద్య మరియు ఆరోగ్య శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, పెద్దపెల్లి డి ఎమ్ హెచ్ ఓ ప్రమోద్, గతంలో డి ఎమ్ హెచ్ ఓ పని చేసిన పుప్పాల శ్రీధర్, డిప్యూటీ డిఎంహెచ్వో లు ఎన్ శ్రీనివాస్, జైపాల్ రెడ్డీ, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, సంఘ నాయకులు, డాక్టర్ ఆకుల శ్రీనివాస్ పార్థివ దేహానికిఘన నివాళులు అర్పించారు.శనివారం ఉదయం నిద్రలోనే హఠాత్ మరణం విషాద వార్త వెలువడగానే వివిధ స్థాయి అధికారులు మరియు వైద్య విభాగం సిబ్బంది అధిక సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆయనతో కలిసి పనిచేసిన పలువురు అధికారులు భావోద్వేగానికి లోనయ్యారు, సేవాభావంతో మానవీయ విలువలతో విధులు నిర్వహించిన వ్యక్తిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎప్పటికీ గుర్తుండిపోతారని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలి

- క్రీడల ప్రోత్సాహమే ప్రభుత్వ ధ్యేయం..
- మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 27 (మనం న్యూస్)ః క్రీడారంగంలో అత్యున్నత స్థాయి వేదికైనా ఒలింపిక్స్ లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించేలా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పొన్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి, స్వతహాగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అన్ని రంగాలతో పాటు క్రీడా రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసి వారిని సాంకేతిక పరంగా శిక్షణనిస్తూ ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించినట్లు చెప్పారు. రాబోయే ఒలంపిక్స్ మొదలు ప్రతి ప్రపంచ క్రీడా వేదికల పైన తెలంగాణ క్రీడాకారులు మువ్వన్నెల జెండా ఎగరవేయాలనేది ప్రభుత్వ ఆశయమన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు నిత్యం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. భవిష్యత్తులో అథ్లెటిక్స్ , కబడ్డీ వాలీబాల్, ఫుట్బాల్, హాకీ ఖోఖో,బ్యాడ్మింటన్, ఆర్చరీ ఇలా ప్రతి క్రీడాంశాల్లో మెరుగైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. అంబేద్కర్ స్టేడియంలో అదునాతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర క్రీడారంగంలో కరీంనగర్ జిల్లా ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ రిటైర్డ్ ఏడీ సిద్ధారెడ్డి సహా పలువురి నేతృత్వంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. నిత్యం రాజకీయ ఒత్తిళ్లతో జీవనం కొనసాగించే ప్రతి ఒక్కరు క్రీడల్లో భాగస్వాములు అయితే మానసి కొల్లాసంతో పాటు శరీర ధారుఢ్యం అలవర్చుకునే అవకాశముందు అన్నారు. తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వెటరన్స్ మొదలు సీనియర్ సిటిజన్ వరకు వయసును లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. వీరిచ్చిన స్పూర్తితో యువ క్రీడాకారులు తమ నచ్చిన క్రీడాంశంలో రాణించాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన వివిధ జిల్లాల నుండి విచ్చేసి మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్న క్రీడాకారుల నుండి గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం పతకావిష్కరణ చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో దాదాపు మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ , తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, డివైఎస్ ఓ శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ చాట్ల శ్రీధర్ ,నీలం లక్ష్మణ్, డి.లక్ష్మి, కిషన్ రావు, శిరీష, శాట్జ్ రిటైర్డ్ ఏడీలు నాగిరెడ్డి సిద్ధారెడ్డి,కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం.... ఎంపీ ఈటెల**

వయస్సు నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడల్లో భాగస్వాములు కావాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆయన శనివారం రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆటవిడుపుగానే కాకుండా ఆరోగ్యకర జీవనానికి దోహదపడతాయన్నారు.
నేటి తరం ఉరుకుల పరుగుల జీవనంలో అనేక ఒత్తిళ్లతో చిన్నతనంలోనే షుగర్, కిడ్నీ క్యాన్సర్ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీటిని అధిగమించేందుకు క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాల మొదలు కళాశాల అన్ని స్థాయిల్లో ప్రతిభావంతుల్ని గుర్తించి ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఖేలో ఇండియా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. గతానికి భిన్నంగా వేలకోట్ల రూపాయలు క్రీడా రంగానికి కేటాయించడం మూలంగా కామన్వెల్త్ , ఏషియన్, ప్రపంచ స్థాయి పోటీల్లో గణనీయమైన ప్రగతి సాధించినట్లు ప్రధాని మోడీ నిన్న జరిగిన ఎంపీల సమావేశంలో పేర్కొన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధించి ప్రపంచ వేదికల పైన భారత్ విశ్వ విజేతగా నిలుస్తుంది అన్నారు. కంప్యూటర్లు సెల్ ఫోన్లతో సాఫ్ట్వేర్లకే పరిమితం కాకుండా మానవ సంబంధాలు మెరుగుపరుచుకుని, ప్రతి ఒక్కరు మెరుగైన జీవనశైలి అలవర్చుకుని ఆరోగ్య భారతాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగ శోభ, రాజన్న వరాల జ్యోతి పాల్గొన్నారు.

# కస్తూరిబాలో అధునాతన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా

- 20 లక్షలతో అదరపు తరగతి గది ప్రారంభం
- పాఠశాలలో మంచినీటి సౌకర్యాన్ని త్వరలో కల్పిస్తా
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ డిసెంబర్ 27 (మనం న్యూస్)ః సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన మదనపు తరగతిగది వాష్రూమ్స్ శనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా విద్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణా రావు కి ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్స్ను ఎమ్మెల్యే వీక్షించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ
పెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు 10 వ 12వ తరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో 40 మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం కు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరో 20 లక్షల రూపాయలతో అదనపు తరగతి గది ల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్ను నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ను నిర్మూలించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, శ్రీ రంగారావు, తిరుమలరావు, నామని రాజిరెడ్డి, వీర గొని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

- బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- రానున్న రోజుల్లో అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారు
- రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి

గోదావరిఖని, డిసెంబర్ 27 (మనం న్యూస్)ః రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి. ఈ మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీలో రామగుండం కార్పోరేషన్ టిఆర్ఎస్ డి అధ్యక్షుడు నీలం బిక్షపతి తదితర నాయకులు, కార్యకర్తలు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా విహెచ్ఆర్ మాట్లాడుతూ... రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్షతో రామగుండం ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజాసమస్యలపై మరింత ఉద్యృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. సింగరేణి స్థలాల్లో నిర్మించుకున్నా ఇండ్లు, దుకాణాలను తొలగించే అధికారం సింగరేణికి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. చిరు వ్యాపారులు, కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఉప సర్పంచ్, మహిళా ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు కల్వర్టులపై శ్రద్ధ చూపని మంథని ఎమ్మెల్యే

- మానిఫెస్టో కమిటి చైర్మన్ మంథనికి ఏం చేసిండో చెప్పాలే
- పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాం
- నాడు ప్రతిపక్ష పాత్ర పోషించలే..నేడు మంత్రిగా పని చేయట్లే
- అందరూ కలిసి పనిచేస్తేనే సమాజం బాగుంటుంది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథనిడిసెంబర్27 (మనంన్యూస్): ఇరుకు కల్వర్టులో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం మంథని ఎమ్మెల్యే కల్వర్టులపై శ్రద్ధ చూపని దుస్థితి నెలకొందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు.శనివారం మంథని మండలం అడవిసోమన్పల్లి శివారులోని ఇరుకు కల్వర్టును పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ మట్టిలో పుట్టి ఈ మట్టిలో పెరిగిన వాళ్లకు మాత్రమే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన, ఆలోచన ఉంటుందన్నారు. మంథని ఎమ్మెల్యే గురించి తాము పదేపదే చెప్తున్నామని,ఈ ప్రాంతంపై,ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యేకు ప్రేమలేదని,మన గురించి ఏనాడు ఆలోచన చేయడని పదేపదే చెప్తున్నామని అన్నారు. ఇందుకు అడవిసోమన్పల్లి సమీపంలోని ఇరుకైక ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు నిదర్శనమన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము డీఎంఎఫ్టీ నిధులో మంథని కాటారం ప్రధాన రహదారి విస్తరణ,పది మీటర్ల వెడల్పుతో కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు.కానీ ప్రస్తుతం ఏడు మీటర్ల వెడల్పుతో ఉన్న కల్వర్టులను విస్తరణ చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రహదారి విస్తరణతో వాహనదారులు వేగంగా వస్తున్నారని,కల్వర్టుల సమీపంలోకి రాగానే అవి ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రానికి మానిఫెస్టో కమిటి చైర్మన్గా ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా ఉండే మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదో ప్రశ్నించాలన్నారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నుంచి భట్టుపల్లి వరకు రహదారి విస్తరణ, కల్వర్టుల నిర్మాణం చేశామని,భట్టుపల్లి సమీపంలోని వాగుపై వంతెన నిర్మించి అద్భుతంగా చేశామన్నారు.అలాగే గాడుదుల గండి, ఎర్రగుట్ట వద్ద రోడ్డును వెడల్పు చేయించామని, అప్పటి ఆర్అండ్బీ అధికారి చందూలాల్ స్వయంగా పర్యవేక్షించి పనులు చేయించారని కొనియాడారు. నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తే ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో చేసి చూపించామన్నారు. గతంలో ఇరుకు కల్వర్టుతో ఓ కారు ప్రమాదానికి గురైన సంఘటనతోనే తాము ప్రత్యేక చొరవ తీసుకుని కల్వర్టులను వెడల్పు చేయించామన్నారు. అయితే గతంలో ఐదేండ్లు ప్రతిపక్షంలో నేడు అధికారపక్షంలో మంత్రిగా ఉండి ఏనాడు మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనిచేయాలేదన్నారు. తాము అధికారంలో ఉండికూడా ప్రతిపక్ష పాత్ర పోషించామని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లామన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా తాము సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమాజానికి నాలుగు స్థంభాలైన మీడియా, ప్రజాప్రతినిదులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే సమాజం బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.మీడియా ప్రతినిధులు సైతం ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అది మీడియా బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏగోలపు.శంకర్ గౌడ్, మిర్యాల ప్రసాదరావు, ఆరేపల్లి కుమార్,తగరం శంకర్ లాల్,ఆకుల రాజబాబు,కనవేన శ్రీనివాస్, పిల్లి.సత్తయ్య, బెల్లంకొండ.ప్రకాష్ రెడ్డి, వేల్పుల గట్టయ్య, మాచిడి రాజు గౌడ్, కాయఢీ.సమ్మయ్య, కొండరవీందర్,జంజర్ల. శేఖర్,ఇర్ఫాన్,పెగడ. శ్రీనివాస్,వెంకటేష్, తదితరులున్నారు.




# వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను వెంటనే సవరించాలి

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి
- జర్నలిస్టుల సంక్షేమపై ప్రభుత్వ కాలయాపనను సహించబోము
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా
- రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన

రాజన్న సిరిసిల్ల,డిసెంబర్27(మనం న్యూస్): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఖ్లీగిఒ జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని లాయక్ పాషా మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెమ్జు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కు పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మంథనిలో అయ్యప్ప స్వామి శోభయాత్ర కన్నుల పండుగ



మంథనిడిసెంబర్27 (మనంన్యూస్)ః మంథని లో అయ్యప్ప స్వామి దీక్షపరులు శోభయాత్ర ను ఘనంగా నిర్వహించారు.శనివారం మంథని పట్టణంలో అయ్యప్ప భక్తులు కన్నుల పండుగగా మంథని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామివారికి ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగ నిర్వహించారు.మంథని గోదావరి నది తీరంలో ఉదయం స్వామి ఉత్సాహ విగ్రహానికి దీక్షాపరులంతా చక్రస్థానాన్ని కన్నుల పండుగగా ఆచరించారు. అనంతరం ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలంకరించిన మండపౌలో వివిధ రకాలపూలతో ఉంచి, ఎరుకలగూడా,బస్టాండ్, అంబేద్కర్ నగర్, గాంధీ చౌక్,హౌజారు కట్ట, మీదుగా ఆలయం వరకు స్వామి శోభయాత్రను దీక్షాపరులు భక్తి శ్రద్ధతో వైభవంగా నిర్వహించారు. శోభయాత్రలో వివిధ వార్డుల భక్తులు, కానుకలు,హారతులు ఇస్తూ కొబ్బరికాయ కొడుతూ,స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే... రాష్ట్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, డిసెంబర్ 27, ( మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఆరె తేజశ్రీ - రాజశేఖర్, చిన్నచంపల్లి సర్పంచ్ గుడి రజిని - ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తలిపారు.

# ఈనెల 30న వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

- **భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి.**
- **ప్రధాన అర్చకుడు వరదాచార్యులు.**

**సంగారెడ్డి డిసెంబర్ 26 మనం న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి మండలం పరిధిలోని శ్రీ వైకుంటపురంలో ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనం నికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ప్రధాన అర్చకుడు వరదాచార్యులు తెలిపారు శనివారం నాడు శ్రీ వైకుంటపురం ఆలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం సుమారు 1,50,000 మంది నుండి రెండు లక్షల మంది వరకు ఉత్తరాల ద్వారా దర్శనం చేసుకుంటారని అన్నారు భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు వచ్చేనెల 13వ తేదీన గోదా రంగనాథ కళ్యాణం 14వ తేదీన ఏకాంత సేవ 15వ తేదీన సర్వమంగళ దేవి ఆవిర్భావ మహోత్సవం కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి దర్శించుకోవాలని సూచించారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- **స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి**
- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత**



**మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 (మనం న్యూస్):** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును,అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**మంచిర్యాల, డిసెంబర్ 27 (మనం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్ కు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ మాజీద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యువ నాయకుడు రెంగుంట వెంకటేష్ తో పాటు సుమారు 150 మంది పార్టీలో చేరగా వారికి మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్టపడ్డ వారందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ లక్కీ డ్రాల పేరుతో మోసం..

- **అధికారుల మౌనం ఎందుకు..?**
- **చెన్నూరులో బహిరంగంగా లాటరీ ప్రచారం.**
- **కూపన్ ధర రూ.1500, మొత్తం కూపన్లు-1600,**
- **రూ.24లక్షల వసూళ్లకు రంగం సిద్ధం**
- **చట్టం తెలుసు, అయినా చర్యలు శూన్యం.**
- **తెలిసీ తెలియనట్టే అధికారుల వైఖరి.**
- **ప్రజలు మోసపోయాకే కేసులా? అనే ప్రశ్నలు.**




**చెన్నూరు డిసెంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణలో లాటరీలు, లక్కీ డ్రాలు చట్టవిరుద్ధమని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, చెన్నూరు పట్టణంలో రియల్ ఎస్టేట్ పేరుతో బహిరంగంగా లక్కీ డ్రా ప్రచారం కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వాల్ పోస్టర్ల ద్వారా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పోస్టర్లు బహిరంగంగా దర్శనమిస్తున్నా అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

రియల్ ఎస్టేట్ రంగంలో అమ్మకాలు నిలిచిపోవడంతో, కొందరు యజమానులు అక్రమ మార్గాలను ఆశ్రయిస్తూ అమాయక ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇల్లు లేదా ప్లాట్లు నేరుగా విక్రయించలేక, లక్కీ డ్రా-లాటరీ పద్ధతులను ఉపయోగించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం కొత్త ట్రెండ్గా మారుతోంది. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని శివాలయం సమీపంలో, కేవలం 200 మీటర్ల దూరంలో ఉన్న 206 గజాల విస్తీర్ణంలోని ఓ ఇంటిని టీమ్ జెండా వాడ పేరుతో గోల్డెన్ ఆఫర్ లక్కీ డ్రా అంటూ బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు. కూపన్ ధరను రూ.1500గా నిర్ణయించి, మొత్తం 1600 కూపన్లు విక్రయిస్తున్నట్టు వాల్ పోస్టర్లలో స్పష్టం చేశారు. అంటే, రూ.24లక్షలు వసూలు చేయబోతున్నారు. అయితే, ఈ తరహా లక్కీ డ్రాలు పూర్తిగా చట్టవిరుద్ధమని చట్ట నిపుణులు స్పష్టం చేస్తున్నారు. లాటరీల నియంత్రణ చట్టం-1998 ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు లాటరీలు నిర్వహించడం నిషేధం. లాటరీ నిర్వహించే అధికారం కేవలం రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే ఉంది. అలాగే గేమింగ్ చట్టం-1974 ప్రకారం అదృష్టంపై ఆధారపడి జరిగే ఈ తరహా వ్యవహారాలు జూదం కిందకు వచ్చి శిక్షార్హమైన నేరంగా పరిగణించబడతాయి. ఇక ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయడం మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ నిషేధ చట్టం పరిధిలోకి వస్తుంది. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ సమయంలో అమ్మకపు విలువ చూపించకుండా ఆస్తి బదిలీ చేయడం చట్టరీత్యా అసాధ్యం. ఈ వ్యవహారాల్లో ప్రజలు మోసపోయే ప్రమాదం తీవ్రంగా ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇన్ని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు దర్శనం ఇస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

**సామాన్యుడికేనా నిబంధనలు. మోసగాళ్లకు మినహాయింపా?**

ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఈ తరహా అక్రమ లక్కీ డ్రాలపై ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత శాఖలదే. చర్యలు ఆలస్యం అయితే అమాయక ప్రజలు మోసపోయే ప్రమాదం మరింత పెరుగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ లక్కీ డ్రాలపై కఠిన చర్యలు తీసుకుంటారా? ప్రజల కష్టార్జితాన్ని కాపాడతారా? అన్నది కాలమే చెప్పాలి.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయండి.. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోండి.

- **విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు**
- **విభజన సమయంలో నేను ఒక్కడినే విభజన చేయకండి అని చెప్పాను.**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.**

**సంగారెడ్డి డిసెంబరు 26(మనం న్యూస్ ప్రతినిధి);** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది ఒక చరిత్రని ఆనాడు ప్రజల భాగస్వామ్యంతో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయిందని దీనిని ప్రధాని మోడీ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు కుట్రలు పన్నుతున్నారని దీనిని కాపాడాలంటే 2029 ఎన్నికల్లో 20 మంది ఎంపీలను గెలిపించుకొని రాహుల్ గాంధీ ప్రధాని అయితే విశాఖ ఉక్కును కాపాడుకోగలుగుతామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం నాడు విజయవాడలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 29 లో ఏపీ నుండి 20 మంది ఎంపీలను గెలిపించండి రాహుల్ గాంధీని ప్రధాని అయితే స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆగిపోతుందని అన్నారు. గుంటూరు నుండి విశాఖ వెళ్లి ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేశారని 1970లో ఇందిరా గాంధీ విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్లో ప్రకటించారని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం విశాఖ స్టీల్ ప్లాంటును కాంగ్రెస్ జాతికి అంకితం చేసిందని అన్నారు అప్పట్లో 14 వేల కోట్లతో ఏర్పాటు చేసిన స్టీల్ ప్లాంట్ వలన విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. వేలు లక్షల కుటుంబాలు స్టీల్ ప్లాంట్ పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆనాటి ఉద్యమం ద్వారా అనేకమంది నాయకులు ఎదిగారని వెంకాయ నాడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా ఎదిగారని పేర్కొన్నారు యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భరిస్తూ విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడుతూ వచ్చారని అన్నారు 14,000 కోట్లతో ప్రారంభించిన స్టీల్ ప్లాంట్ విలువ నేడు రెండున్నర లక్షల కోట్ల సంపదకు చేరిందని పేర్కొన్నారు దీనిపైన మోడీ కన్ను పడడంతో ఎవరికో కట్టబెట్టాలని దురుద్దేశంతో కుట్రలు మొదలయ్యాయని బిజెపి ప్రభుత్వం ఏర్పడి సమయానికి మన రాష్ట్రం విడిపోయిందని అన్నారు విభజన వల్ల ఏపీలో కాంగ్రెస్ను పూర్తిగా ప్రజలు ఓడించారని విభజన అనంతరం చంద్రబాబు జగన్ సీఎం గా పనిచేసిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొన్నారు . మోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఆస్తులు కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని పేర్కొన్నారు రెండు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ప్లాంట్ కూడా కట్టబెట్టల కుట్రలు పన్నుతున్నాడని విమర్శించారు ఈ విషయంలో మాజీ సీఎం జగన్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు మోడీకి దోస్తీగా ఉన్న జగన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపలేదు అని ప్రశ్నించారు ఢిల్లీలో ప్రధాని మోడీ అయిన ఏపీలో పాలకులు మారిన స్టీల్ ప్లాంటును ఆపలేకపోయారని విమర్శించారు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మాత్రం కార్మికులు శిబిరాలకు వెళ్లి మద్దతు తెలిపారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా విశాఖ వెళ్లి కార్మికులను కలిశారని మోడీకి పవన్ కళ్యాణ్ ఇంకా సన్నిహితంగా మెలిగే వ్యక్తిగా ఉన్న స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోలేరని ప్రశ్నించారు ప్రజలను మోసం చేసేందుకే ఎన్నో కుట్రలు చేస్తున్నారని సోనియా గాంధీ రాజకీయంగా నష్టపోతామని తెలిసికూడా విభజన చేసి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. చంద్రబాబు జగన్ పవన్ కళ్యాణ్ పార్టీల ఎంపీలు విశాఖ హక్కు ఫ్యాక్టరీ కోసం పోరాటం చేసి కాపాడుకోవాలని అన్నారు రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణ ఆగిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండాల ని కోరుకున్న ఏకైక వ్యక్తిని నేనేనని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి చెందాలని ఇరువు రాష్ట్రాల ప్రజలు బాగుండాలన్నది నా ఆకాంక్ష అని అన్నారు.



# సోలార్ లైట్లు పంపిణీ

**మంగపేట,డిసెంబర్ 27(మనం న్యూస్):** మండలంలోని బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాజెక్ట్ నగర్ (గొత్తికోయగూడెం) లోని గొత్తికోయలకు హైదరాబాద్కు చెందిన రాబిన్ హుడ్ సంస్థ సహకారంతో ఎస్సై టీ.వీ.ఆర్.సూరి ఆధ్వర్యంలో రగ్గులు, సోలార్ లైట్స్, బిస్కెట్స్, పండ్లు పంపిణీ చేశారు. ప్రాజెక్ట్ నగర్ (గొత్తికోయగూడెం) లోని మొత్తం 22 గొత్తికోయ కుటుంబాలకు పంపిణీ చేసినట్లు మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి తెలిపారు.



# చేవెళ్లలో కుక్కల స్వైర విహారం

- **పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**

**చేవెళ్ల, డిసెంబర్ 27 (మనం న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. మున్సిపాలిటీలోని రంగారెడ్డి నగర్ కాలనీలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పంది ంచి కుక్కల బెడద నుండి కాపాడాలని కోరారు.

# మహిళా సంఘం భవనాల స్థలాల కోసం తొలిగిన ఇబ్బందులు

- **చంద్రవెల్లి, బుదా కలాన్, బుచ్చయ్యపల్లి భూదానాలు.**
- **మహిళా సంఘాల నూతన భవన నిర్మాణానికి రంగం సిద్ధం.**



**బెల్లంపల్లి, డిసెంబర్ 27, (మనం న్యూస్ ):** బెల్లంపల్లి మండలంలో మహిళా సంఘ భవనాల కోసం స్థలాలు లేక కొనుక్కోవడానికి డబ్బులు లేక మహిళలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి లో దాసరి అఖిల్ గౌడ్, బుదా కలాన్ లో సర్పంచ్ దాడి నాగేష్, బుచ్చయ్య పల్లి లో జిట్టవేణి శంకరమ్మ లక్మయ్య దంపతులు వివో సంఘాల భవనాల కోసం వారి భూములను దానంగా ఇచ్చి వారి గొప్ప మనసును చాటుకున్నారు. దీంతో వివో సంఘాల నూతన భవన నిర్మాణాలకు రంగం సిద్ధం చేశారు. శనివారం రోజున ఆయా గ్రామాల్లో ఇచ్చినటువంటి భూములను ఎంపీడీవో మహేందర్, ఏపీఎం విజయలక్ష్మి లు ఆయా గ్రామాల సర్పంచులు స్థలాలను పరిశీలించారు. సందర్భంగా గ్రామ సర్పంచులు, మహిళా సంఘాలు బూదాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రవెల్లి సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, బుదా కలాన్ సర్పంచ్ దాడి నాగేష్, బుచ్చయ్యపల్లి సర్పంచ్ జాడి మహేశ్వర్, చంద్రవెల్లి ఉపసర్పంచ్ గజేల్లి రాజకుమార్, ఏఈ విష్ణు, సీసీలు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ డిక్రీ ఉన్నా మా భూమి కబ్జా చేసి చంపుతామని బెదిరిస్తున్నారు

## పోలీసు,రెవెన్యూ శాఖ ల కు ఫిర్యాదు చేసినాఅధికారులు పట్టించువడంకోలేదు

- **బాధిత కుటుంభం ఆవేదన.**



**బెల్లంపల్లి, డిసెంబర్ 27,(మనం న్యూస్):** కోర్టు డిక్రీ ఉండి,ఎనబై ఏళ్ళు గా తమ పేరున గల ఐదు ఎకరాల లావణి పట్టా భూమి లో రెండున్నర ఎకరాల భూమిని బెల్లంపల్లి మండలం తాళ్ళ గురిజాల గ్రామానికి చెందిన వ్యక్తులు భూమి కబ్జా చేశారని కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంభం పేర్కొంది.ఈమేరకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మేరుగు పోశం అతని భార్య మేరుగు సాలక్క, కొడుకు మేరుగు భీంసేన్, కోడలు మేరుగు రాజేశ్వరీలుతమగోడు వెల్లడించారు.1973 లో నాటి ప్రభుత్వం ఐదెకరాల లావణి భూమిని జజ్జరవెల్లి గ్రామంలో ని సర్వే నెంబర్ 1/5ఎ/1 లో నాటి ప్రభుత్వంతమకుఇచ్చిందని వారు వెల్లడించారు.తమ పాలివారైన బెల్లంపల్లి మండలంతాళ్లగు రిజాల గ్రామానికిచెందిన మేరుగు మల్లేష్ తో పాటు అతని కొడుకులు మేరుగు కుమార స్వామి,మేరుగురమేష్ పోలీస్ కానిస్టేబుల్ మేరుగు విజయ్ కుమార్ అండదండలతోఅందరు కలిసితమ భూమి ఎందుకు కబ్జా చేస్తున్నారనిఅడిగితేచంపేస్తాంఅంటూవారుబెదిరిం ఫులకుగురిచేస్తున్నారనిబాధితులుఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం పై తమకు న్యాయం చేయాలని కన్నెపల్లి తహసీల్దార్ కు,ఎస్సై కి ఆగస్టు 9 న,ఇదే నెల లో మంచిర్యాల డీ సీ పీ కి, బెల్లంపల్లి ఏ సీ పీ కి డిసెంబర్ 23 న, 24 న తాండూర్ సీ ఐ కి కూడా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించు కోవడం లేదని వారు చెప్పారు. అంతే కాకుండా తరుచుగా తమ భూమి విషయం లో 2017 నుంచి వారు తల దూరుస్తూ గొడవలు చేస్తూ బెదిరిస్తు న్న వ్యక్తుల పై బెల్లంపల్లి సివిల్ కోర్టు లో 2017 జూన్ లో కేసు వేయగావిచారించిన మున్సిఫ్ కోర్టు జడ్జి 2025 అక్టోబర్ 27న భూమితమకు చెందినదని ఇతరులకు ఈ భూమి కి ఎలాంటి సంభంధం లేదని తమ కు అనుకూలంగా కోర్టు జడ్జి మెంట్ ఇస్తూ డిక్రీ జారీ చేసిందని బాధితులువెల్లడించారు.తమను చంపుతా మని నిత్యం భూమి పైకి వస్తూ బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేసి జబ్జా దారుల నుంచి భూమినిఇప్పించాలనివారు అధికారులనుకోరారు. అంతే కాకుంటా పూర్వమే గ్రామం లోని సర్వే నెంబర్ 144 లోగల ఉమ్మడి భూమి7.33 ఎకరాలు భూమి ఉండగాఅదిపూర్వమే పాలి వరందరంకలిసి పంచుకోవడం జరిగిందన్నారు.ఈ భూమి పక్కనే గల సర్వే నెంబర్1/5ఎ/1లో గల 5 ఎకరాల తమ స్వంత భూమికి వారికీ ఎలాంటి సంభంధం లేదని వారు పేర్కొన్నారు.కావాలని భూమి కబ్జా చేసి గొడవలు వారు తాళ్ళ గురిజాల కు చెందినవారి నుంచి తమకుటుంబానికి ప్రాణ భయం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఇచ్చిన జ జడ్జిమెంట్ ను డిక్రీ ని దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ను మంచిర్యాలడీ సీపీని కోరారు.

# ప్రజలకు సౌలభ్యంగా ఉండే విధంగా సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**రంగారెడ్డి డిసెంబర్ 27 (మనం న్యూస్)** జి.హెచ్.ఎం.సి. పరిధిలో నాగోల్ సర్కిల్ కు సంబంధించి ఆరు డివిజన్లో ప్రజలకు సౌలభ్యంగా సెంటర్ గా ఉండేటట్టు సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి అని సిపిఐ ఉప్పల్ మండల, మేడ్చల్ జిల్లా సమితి నాయకులు డిమాండ్ చేశారు.

నూతనంగా మహా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏర్పాటు చేస్తున్నటువంటి నూతన సర్కిల్ ను డివిజన్లో ప్రజల సౌకర్యార్థం, ఆలోచన చేసి అందరికీ సెంటర్ గా ఉండేటట్టు సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన పరిపాలన కార్యాలయం,పెద్ద అంబర్పేట్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయడానికి పూనుకున్న అధికారులు, ప్రజల అసౌకర్యాన్ని కూడా గమనించాలిఒక పక్కన మూడు డివిజన్లోప్రజలకు 12 కిలోమీటర్లుదూరం అవుతుంది. ప్రజలు వెళ్లి వారి యొక్క సంబంధిత సమస్యలు పరిష్కారానికి 12 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుంది. పేద,మధ్యతరగతి, వర్గాలు వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది.కావున ముందుచూపుతో సర్కిల్లోని అన్ని డివిజన్లో ప్రజల సౌకర్యార్థం తట్టి అన్నారం గ్రామంపరిధిలో గల ప్రభుత్వ భూమి ఉన్నందున శాశ్వత సర్కిల్ కార్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు.





## నేడు ప్రముఖ రచయిత్రి 'ఓల్గా'కు పౌర సన్మానం

- స్వేచ్ఛావరణం నిర్వాహకురాలు సుమతి

ఖమ్మం, డిశెంబర్ 23(మనం న్యూస్): నేడు ఆదివారం ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సాహితీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేఛ్ఛావరణం నిర్వహకురాలు సుమతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరిస్తారని, ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధికే ఖర్చు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- 12,500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- 8,600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ప్రారంభం
- కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం,
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





నేలకొండపల్లి, డిసెంబర్ 27(మనం న్యూస్): ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12, 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు. 13,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్‌కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరపున ఆర్టీసీ సంస్థకు 8,600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలనే లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు వంటి మౌళిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి కోసం విద్యుత్ శాఖ తరపున చాలా వేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని, వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా పున:రుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సుపరిపాలన అందించే దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాధ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి

- చేప పిల్లల పంపిణీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, డిసెంబర్ 27(మనం న్యూస్): మత్స్యకారుల జీవనోన్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తోందని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెరువులు, కాలువలు, జలాశయాలను సమర్ధవంతంగా వినియోగించి మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమిచ్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ ద్వారా మంజూరైన చేప పిల్లలు మత్స్యకార కుటుంబాలకు స్థిర ఆదాయం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రావు, డి టి రామారావు , ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారులు సూపర్డెంట్ సయ్యద్ కాజా నూరుద్దీన్ , ఫీల్ ఆఫీసర్ ఎన్ కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ పాల్వంచ రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత, ఉప సర్పంచ్ కోటుం మనోజ్ కుమార్, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సిరియాల చైతన్య నాయుడు, వార్డు మెంబర్లు మానస, మాదాడి రాజేష్, కృష్ణవేణి, సామ శ్రీనివాస్ రెడ్డి, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, రామానుజవరం ఉపసర్పంచ్ కోడారి రాణి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## దాట్ల ఉన్నత పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయి అవార్డ్

ఖమ్మం, డిసెంబర్ 27(మనం న్యూస్): నవంబర్ నెలలో బాలల దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన కథలు, కవితలు, పద్యాలు, నాటికలు తదితర బాలసాహిత్య పోటీలలో కవితా ప్రక్రియలో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని భాషబోయిన ఈక్షిత 'దారి దీపం' కవితకు రాష్ట్ర స్థాయి ప్రధమ బహుమతి, పద్య పోటీలలో ప్రోత్సాహ బహుమతి లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని పైడి జయరాజ్ ప్రివ్యూ దియేటర్ రవీంద్ర భారతి లో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా నమోజు బాలాచారి అధ్యక్షతన బాలసాహిత్య సదస్సు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈక్షితకు ఈ సదస్సు ముఖ్య అతిథి,పి. రవీందర్ అడిషనల్ కమిషనర్ పంచాయితీ రాజ్ మరియు రూరల్ ఎంప్లాయిమెంట్, విశిష్ట అతిథి డాక్టర్ మణికొండ వేదకుమార్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య సమక్షంలో ప్రశంస పత్రం, జ్ఞాపిక, నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో మొలక పత్రిక సంపాదకులు వేదాంత సూరి, సంగనభట్ల చిన రామకృష్ణ సాహితీవేత్త, పి. రామానుజచారి సాహితీవేత్త, డాక్టర్ సమ్మెట విజయ, సాహితివేత్త, పైడిమర్రి గిరిజ సాహితివేత్త, డాక్టర్ సగిలి సుధారాణి సాహితీవేత్త, గరిపెల్లి అశోక్ సాహితివేత్త, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ సాహితీవేత్త లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు సహపాఠ్యంశాలలో ప్రతిభ కనపరుస్తూ, వివిధ సాహిత్య ప్రక్రియలలో తర్ఫీదు పొందుతూ, కవితలు, కథలు, పద్యాలు తదితర ప్రక్రియల్లో సృజన చేస్తున్నారని, ఈ విషయంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని తెలిపారు. భవిష్యత్తులో తెలుగు భాష పరి రక్షణ లో మేము సహితం ముందుంటామని వివరించారు. ఈ సందర్భంగా ఈక్షిత ను పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిచిత తదితరులు అభినందించారు.

## దళ్ సింగ్, లక్కినేనిలను అభినందించిన కేటీఆర్



కొత్తగూడెం, డిసెంబర్ 27(మనం న్యూస్): ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి సొసైటీ మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్‌లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ కు వారిద్దరిని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేశారు. ఈ సందర్భంగా దళ్ సింగ్, సురేందర్ లు భద్రాచల రామాలయం నుంచి ప్రత్యేకంగా తెచ్చిన స్వామి వారి శాలువ, లడ్డు ప్రసాదాన్ని యువనేత కేటీఆర్ కు అందజేశారు. అనంతరం కేటీఆర్ ఇరువురు నేతలను అభినందిస్తూ.. మీ చేరిక బీఆర్ఎస్ కు మరింత బలం చేకూర్చిందని, రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు.



## ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలి

- ఐ.టీ.డీ.ఏ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మారుమూల కొండరెడ్ల గ్రామంలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి పర్యటన



దమ్మపేట, డిసెంబర్ 27(మనం న్యూస్): ఆదివాసీ గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఐ.టీ.డీ.ఏ ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ రాహుల్‌తో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పామాయిల్ మొక్కలు నాటారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఆదివాసీ గిరిజన రైతులకు పవర్ స్ప్రేయర్స్ పవర్ మిల్స్ సోలార్ లైట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ విద్యా వైద్యం మౌలిక వసతులు కల్పన ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే వారికి విద్యుత్ కనెక్షన్లు సోలార్ పంపు సెట్లు అందించాలని, చేతి వృత్తులు అంతరించకుండా ఐ.టీ.డీ.ఏ ఆధ్వర్యంలో చేయూత ఇవ్వాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ నివేదికలు సిద్ధం చేయాలని, నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే రీతిలో ఆదివాసులకీ ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, రావు గంగాధర్ రావు, ఎర్ర గొర్ల రాదయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పూసుకుంట సర్పంచ్ యాట్ల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### చుంచుపల్లిలో తండాలో
## యువజన సాధికారత ప్రజా చైతన్య సమావేశం



చుంచుపల్లి, డిసెంబర్ 27(మనం న్యూస్) : చుంచుపల్లి గ్రామంలో ఫార్మేషన్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన సాధికారత మరియు ప్రజా చైతన్య సమావేశం అత్యంత స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ సమావేశానికి గ్రామ యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, అతిథుల సందేశాలను ఆసక్తిగా ఆలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటేల్ సత్తిరెడ్డి, వి. రామారావు, ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన అతిథి శ్రీనివాస్, శంకర భారతి సభ్యులు పి. యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుంచుపల్లి సర్పంచ్ వీరన్న మాట్లాడుతూ, యువతను మరియు ప్రజలను చైతన్యపరిచే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. సమావేశానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాలతో చుంచుపల్లి యువతను ఉత్తేజపరిచిన అతిథులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమావేశానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాలతో చుంచుపల్లి యువతను ఉత్తేజపరిచిన అతిథులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అతిథులు చేసిన సూచనలు గ్రామ యువతకు మంచి మార్గనిర్దేశంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫార్మేషన్ సొసైటీ కమిటీ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ వీరన్న చుంచుపల్లి ఫార్మేషన్ సొసైటీ కమిటీ.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన





ఖమ్మం, డిసెంబర్ 27(మనం న్యూస్): ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చి దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ₹జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ₹ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కోర్టు భవన నిర్మాణంకు భూమి పూజ చేసిన హైకోర్టు జస్టిస్

- కక్షి దారులకు సత్వర న్యాయం అందాలి,రాజ్యాంగ హక్కులు రక్షించాలి
- రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్





**మహబూబ్ నగర్, 27డిసెంబర్,( మనం బ్యూరో):** కక్షిదారులకు సత్వర న్యాయం అందాలని,రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కు కృషి చేయాలని న్యాయవాదులు,న్యాయ మూర్తులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,మహబూబ్ నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ అన్నారు.శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 81 కోట్ల రూ.ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయం కు ఆయన హై కోర్ట్ న్యాయ మూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్,జస్టిస్ జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి,జస్టిస్ టి.మాధవి,జస్టిస్ నందికొండ నర్సింగరావు లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం 2 ఎకరాల 5 గుంటల స్థలంలో సరిపోని విధంగా ఉందని,నూతన కోర్టు భవన సముదాయం విశాలంగా నిర్మించాలని ప్రభుత్వం 14 నవంబర్ 2024 లో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

10 ఎకరాల 5 గుంటల స్థలం లో జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీ కి దగ్గర బండమీది పల్లి లో 81 కోట్ల రూ.లతో స్టిల్ట్ తో కలిపి జి+3 న10+2 కోర్టుల భవనం నేడు( శనివారం) శంకుస్థాపన చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ భవనం ను 24 నెలల కాలంలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాకు భౌగోళికంగా,పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని,వ్యవసాయం జీవనోపాధి గా,పట్టణీకరణ తో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. 30 నవంబర్ 2025 నాటికి మహబూబ్ నగర్ లో 18446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పన తో కోర్ట్ లు పెండింగ్ కేసులు తగ్గించే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 16,జడ్చర్ల లో 3 కోర్టులు 19 కోర్టు లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 293 మంది సిబ్బంది కి గాను 252 మంది ఉన్నట్టు వెల్లడించారు.జిల్లా లో 504 మంది అడ్వకేట్ లు ఉండగా,35 మంది మహిళా అడ్వకేట్ లు ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. జిల్లాను కలెక్టర్,ఎస్.పి.,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహిళలు కావడం గొప్ప విషయమని తెలిపారు. హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన కోర్టు భవన సముదాయం శంకుస్థాపన చేసుకోవడం కక్షిదారులు,న్యాయ వాదుల చిరకాల కోరిక నెరవేరిన సందర్భం గా వర్ణించారు. పాలమూరు జిల్లా అసలు పేరు రుక్మాపూర్ అని,1890 లో మహబూబ్ నగర్ గా మారిందని తెలిపారు.

పాలమూరు లో భూముల రేట్లు పెరిగాయి. ఒకప్పటి కరవు జిల్లా అబివృద్ధి లో ముందుకు వెళ్తుందని అన్నారు.జిల్లా ప్రజలు ప్రేమ గలవారని అన్నారు. కోర్ట్ లలో పెండింగ్ కేసులు కేవలం న్యాయ అధికారులు,న్యాయవాదుల దే బాధ్యత కాదని , అందరికి బాధ్యత ఉందని అన్నారు. హై కోర్ట్ లో 27 నుండి 42 కు న్యాయ మూర్తులు పెరిగి నప్పటికీ 2,33,000 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. జిల్లా కోర్టు 18,446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. అమెరికాలో 97 శాతం కేసులు ట్రయల్ కు వెళ్లవని, అప్పిలేట్ కర్ట్ కు వెళ్ళే కేసులు కేవలం ఒక శాతం మాత్రమే నని తెలిపారు.ప్రీ బార్గెన్ చేస్తారని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు తగ్గించుకోవాలి. న్యాయవాదులు కమ్యూనిటీ పెద్దలకు మధ్యవర్తిత్వం శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు.మొదటి దశ పూర్తి చేసినట్లు, రెండవ,మూడవ దశ పూర్తి చేయాలని అన్నారు.కేసులు పెండింగ్ సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటే ప్రజలు వ్యవస్థ పై విశ్వాసం కోల్పోతారని తెలిపారు .ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి లకు 150 మందికి నియామకం కు నోటిఫికేషన్ వేస్తే 49 మంది మాత్రమే ఎంపిక అయ్యారని తెలిపారు.జూనియర్ లు సీనియర్ లను గౌరవించాలి పని నేర్చుకోవాలని అన్నారు.జిల్లా నుండి జూనియర్ సివిల్ జడ్జి లు కనీసం 25 మంది ఎంపిక కావాలని తెలిపారు రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి మాట్లాడుతూ కేసుల సంఖ్య పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని,భూ తగాదాలు ఉదాహరణగా పేర్కొన్నారు. గతంలో కోర్టుకు కు వెళ్లాలంటే ఆలోచించే వారని,నేడు కోర్ట్ కు వెళితే పరిష్కారం లభిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,లీగల్ ఎయిడ్,లోక్ అదాలత్ లు వంటి సంస్థలు కారణమని అన్నారు. సమాజం కు లాయర్ లు ముఖ్యమని,కుటుంబ,రాజకీయ,తగాదాలకు న్యాయవాదులు సలహా ఇస్తారని,జడ్జికి, కక్షి దారునికి న్యాయవాది సంధానకర్త గా ఉంటారని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం మౌలిక వసతుల కల్పనలో స్వీకరించాలని అన్నారు.పేరు,ఆస్తులు సంపాదించారని,వచ్చే తరం కు సరైన గైడెన్స్ ఇవ్వడం లో వెనకబడి ఉన్నామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జస్టిస్ టి.మాధవి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నా పుట్టినిల్లు,మెట్టినిల్లు అని తెలిపారు. జిల్లా ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న జిల్లా పాల లాంటి మనస్సు ఉన్న ప్రజలు జిల్లా ప్రజలు అని ఆమె అన్నారు. శ్రమ పడే మనస్తత్వం ఉన్న వారు నాయకత్వం లో ముందు వరుసలో ఉన్న జిల్లా అని పేర్కొన్నారు 1833 లో నిర్మాణం చేసుకున్న ప్రస్తుత భవనం 1951 లో జిల్లా కోర్టు గా ఏర్పడినట్లు తెలిపారు.

మౌలిక వసతుల కల్పన తో ఒక విశ్వాసం,ధైర్యం వస్తుంది అన్నారు.సాంకేతిక ప్రగతిని ఎంత వరకు ఉపయోగించుకోవాలో అంత వరకే ఉపయోగించుకోవాలని అన్నారు.కృత్రిమ మేధ ఏ ఐ .టూల్ గానే ఉపయోగించాలి సమాధానం కు కాదని అన్నారు. జస్టిస్ నందికొండ నర్సింగ రావు మాట్లాడుతూ కేసులు పెరగడం కక్షిదారులు పెరిగారని, కోర్టులు పెరగడం,వసతులు తగ్గడం,ఇరుకు గదులలో పని చేయడం జరుగుతుందని అన్నారు న్యాయ కార్యదర్శిగా బిల్డింగ్ కమిటీ సభ్యునిగా కోర్టు నూతన భవనానికి 10 ఎకరాల 5 గుంటల స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. నేడు శంకుస్థాపన కు రావడం సంతోషం కలిగిందని అన్నారు శుభ పరిణామం అన్నారు.ఆర్‌బి శాఖ ద్వారా భవనం త్వరగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి,అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగ రావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ చైర్మన్ అనంత రెడ్డి,ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే,జీవన్ రెడ్డి





**జగిత్యాల డిసెంబర్ 27(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డి ఎమ్ హెచ్ ఓ) డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం 5 గంటలకు గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు డా. ఆకుల శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ సందర్భంగా వైద్య రంగం లో డా.శ్రీనివాస్ చేసిన సేవలను ప్రజాప్రతినిధులు గుర్తుచేసుకున్నారు. డి ఎం హెచ్ వో గా పదవి బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం ఎంతో విచారకరమైన విషయం అని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య, చల్ గల్ సర్పంచు జున్ను రాజేందర్, మాజీ ఎమ్ పి పి దారం రమేష్ బాబు, జగిత్యాల జిల్లా వైద్య అధికారులు,వివిధ హోదాల్లో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు తదితరులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ పార్తివ దేహానికి నివాళులు అర్పించారు. శోక సముద్రంతో అంతిమ యాత్ర వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ)గా ఈ నెల 18 నుండి సేవలందిస్తూ, ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఉన్న డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందడం జిల్లావ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. శనివారం ఉదయం ఆయన హఠాత్తుగా నిద్రలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహచరులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ వార్త వెలువడగానే ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, తమ సహచరుడి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోయారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన ఆకుల శ్రీనివాస్ మరణం వైద్య శాఖకు తీరని లోటుగా వారు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఈ విషాద వార్త వెలువడగానే కలెక్టరేట్ సిబ్బంది, వైద్య విభాగ సహచరులు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, బంధువులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి ఉదయం నుండే చేరుకొని శోక సముద్రం తో అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

- ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన అర్థోస్కోపీక్ వైద్యం
- వైద్యులకు నా అభినందనలు
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి డిసెంబర్ 27 (మనం ప్రతినిధి):** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడడంతో ఆ వ్యక్తికి గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ కి సూచించగా ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లిష్టతరమైన ఈ సర్జరీని ఆర్థోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ చేశారు .ఈ సర్జరీ చేపించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుంది, ఈ సర్జరీని పెద్దపల్లి జిల్లాలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేశారు .

ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్, డాక్టర్ భవాని లకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అభినందనలు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణి మహిళ కవల పిల్లలతో పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆ మహిళకు ఆసుపత్రిలో అన్ని రకాల పరిక్షలు చేపించారు. ఈమెకు రక్త పరీక్షలో రక్తకణాలు 50 వేలుగా ఉన్నట్టుగా నిర్ధారించారు. అలాగే సదరు మహిళకు హై బి పి కూడా ఉండడము మూలంగా చేయబోయే ఆపరేషన్ క్లిష్టంగా వుంటుంది అని డాక్టర్లు తెలియజేయగా ఈ క్రమములో కొత్తపల్లి సర్పంచ్ శ్రీ పెర్క రిబ్కా సంతోష్ వెంటనే ఆ మహిళ ఆరోగ్య పరిస్థితిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఆ గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేయాలనీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ కి చెప్పారు. వెంటనే స్పందిచిన సూపరింటెండెంట్ ఆ గర్భిణి మహిళకు అత్యవసంగా శస్త్రచికిత్స చేశారు. ఆపరేషన్ చేసిన వైద్య బృందం డాక్టర్ మిరాజ్ ఫాతిమా, డాక్టర్ భవాని, పుట్టిన కవల పిల్లలను ఎస్ ఎన్ సి యు లో అడ్మిట్ చేశారు. తల్లిని ఐసీయూ లో వుంచి చికిత్స అందిస్తున్నారు. అదేవిదంగా రక్తకణాలు కూడా ఎక్కించి వారిని ప్రాణాపాయం నుండి తప్పించారు. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ కు ఎమ్మెల్యే అభినందించారు.

అదేవిధంగా ఇలాంటి ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించుకోగలరని ఎమ్మెల్యే విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతుల పక్షాన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పోరాటం

### ఎన్.హెచ్.ఆర్.సి ఫిర్యాదుతో కదిలిన జిల్లా యంత్రాంగం



**జగిత్యాల డిసెంబర్ 27(మనం ప్రతినిధి):** వ్యవసాయ సీజన్ ప్రారంభమైన వేళ ఎరువుల దుకాణ యజమానులు సాగిస్తున్న 'లింకింగ్' దోపిడీని అరికట్టి, రైతులను ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ( ఎన్ జి ఓ ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో అడిషనల్ జిల్లా కలెక్టర్ రాజ గౌడ్ ని కలిసి, ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో యూరియా, డీఏపీ ( డీ ఏ పి) వంటి అత్యవసర ఎరువుల కొరతను సాకుగా చూపి వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు ఒక బస్తా ఎరువు కావాలంటే, దానితో పాటు సంబంధం లేని ఖరీదైన పురుగుమందులు లేదా టానిక్కులను బలవంతంగా అంటగడుతున్నారని, ఇది ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ - 1985 కి విరుద్ధమని వారు పేర్కొన్నారు.వారి ముఖ్య డిమాండ్లు ప్రతి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులతో స్క్వాడ్లను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.లింకింగ్ పద్ధతిని ప్రోత్సహించే డీలర్లపై కనికరం లేకుండా చర్యలు తీసుకుని, వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి. రైతు పెట్టుబడి ఖర్చులు పెరిగి ఇబ్బందుల్లో ఉన్న అన్నదాతను వ్యాపారుల దోపిడీ నుండి కాపాడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది అని చెప్పారు చెమట చిందించి అన్నం పెట్టే రైతు కన్నీరు పెడితే సమాజం బాగుపడదు. వ్యాపార లాభం కంటే రైతు ప్రాణం విలువైనది' అని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విన్నపంపై అడిషనల్ కలెక్టర్ రాజ గౌడ్ గారు తక్షణమే స్పందించారు. వినతి పత్రం అందిన వెంటనే, కౌన్సిల్ ప్రతినిధుల సమక్షంలోనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఎరువులతో పాటు ఇతర మందులను బలవంతంగా విక్రయిస్తే (లింకింగ్) కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదిక అందజేయాలని అధికారులను ఆజ్ఞాపించారు.అధికారుల సత్వర స్పందన పట్ల ఎన్.హెచ్.ఆర్.సి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రైతు శ్రేయస్సు కోసం అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని వారు కోరారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను, రైతుల సమస్యలపై వారికున్న నిబద్ధతను అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజల హక్కుల కోసం, ముఖ్యంగా అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం సాధిఖ మరియు దాని సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రావ్ గారు,జాతీయ కన్వీనర్ జలదిశ్వర్, స్టేట్ ప్రెసిడెంట్ నక్క గంగారాం, మరియు రమేష్, అంజయ్య,దేవ్ సింగ్ రాథోడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామిభక్తి పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**జగిత్యాల డిసెంబర్ 27(మనం న్యూస్):** జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట శ్రీవెంకటేశ్వర స్వామి వారి మీద రూపొందించిన భక్తి పాట ను, శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్‌నుజగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు డా సంజయ్ ఆవిష్కరించారు. భక్తి పాట రూపొందించడానికి కృషి చేసిన పాట రచన సిరికొండ రాజేశం,సింగర్ ప్రభ,సంగీతం సందీప్,సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ**

హిందూ సనాతన ధర్మం నేడు ప్రపంచంలో అందరికీ ఆదర్శం గా నిలిచింది. ఫేస్ బుక్ వాట్సాప్ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక దిగ్గజాలు సైతం భారత దేశంలో ధర్మ మార్గం పై మక్కువ చూపిస్తున్నారని అన్నారు. ఇతర మతాలను గౌరవించాలి మన మతాన్ని ప్రేమిస్తూ ఉండాలి హిందువుగా జన్మించినందుకు గర్విస్తున్న.. హిందూ ధర్మం సమస్త జీవ రాశులు బాగుండాలని కోరుకుంటుంది. నాచే భక్తి పాట యుట్యూబ్ ఛానల్ ఆవిష్కరించిన అంబారిపేట ప్రజలు అందరికీ ధన్యవాదాలు.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జగిత్యాల నియోజకవర్గం,తెలంగాణ రాష్ట్రం పై ఉండాలని ఆకాంక్షించారు. అంబారీపేట వెంకన్న దర్శనం తర్వాత నగర్ వనం కూడా సందర్శించవచ్చు అని అన్నారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



- క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, డిసెంబర్ 27(మనం ప్రతినిధి):** శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు ముందస్తు మొక్కలు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, క్యూ లైన్ నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను సూచించారు.

శనివారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఆదివారం, సెలవు రోజుల లో అధిక సంఖ్యలో భక్తులు ముందస్తు మొక్కలు చెల్లించుకోవడానికి వచ్చే అవకాశం ఉందని , వారికి ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ క్యూలైన్ నిర్మాణాలు పరిశీలించి పనులలో వేగం పెంచాలని క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని భారీ రాతి స్తంభాలపై త్వరితగతిన బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని, ఆలయ ఫ్లోరింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలని, సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చైనా మాంజాపై పంజా

### ప్రజల ప్రాణాల రక్షణకే పోలీసుల చర్యలు

### చైనా మాంజా విక్రయాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**మహబూబ్ నగర్, 27డిసెంబర్, (మనం బ్యూరో):** మహబూబ్‌గర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు శనివారం మహబూబ్నగర్ వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ చౌరస్తా, మార్కెట్ ఏరియా మరియు రామ మందిర్ కూడళ్లలో వన్టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ సీనయ్య మరియు సిబ్బంది కలిసి చైనా మాంజాపై పంజా అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైనా మాంజా వల్ల ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు, వాహనదారులు మరియు పక్షులకు ప్రాణాపాయం ఏర్పడుతోందని, గతంలో అనేక ప్రమాదాలు జరిగినట్లు ప్రజలకు వివరించారు. చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడం, తీవ్ర గాయాలు కావడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ అప్పయ్య వన్టౌన్ పరిధిలో చైనా మాంజా అమ్ముతున్న షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా అమ్మడం, తయారు చేయడం మరియు నిల్వ ఉంచడం చట్ట విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘించిన షాపు యజమానులు మరియు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఇకపై చైనా మాంజా విక్రయాలు లేదా వినియోగం చేస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా, మాంజాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు జిల్లావ్యాప్తంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించి చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా మానేయాలని, ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గ ప్రజల కోసం నిరంతం పని చేస్తున్నాం
- పేద ప్రజలకు సి.ఎం.ఆర్.ఎఫ్ ఒక ఊరట
- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు
- పేదలకు మెరుగైన వైద్యసేవలు
- ప్రభుత్వ దవాఖాన 50 పడకల నుండి 100 పడకలకు పెంపు
- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం
- ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి డిసెంబర్ 27 (మనం ప్రతినిధి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 1,07,57,750/- (ఒక కోటి ఏడు లక్షల యాభై ఏడూ వేల ఏడువందల యాభై రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు అలాగే గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ.12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన



- అదనపు కలెక్టర్ కు వినతి
- సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు

**పెద్దపల్లి, డిసెంబర్ 27 (మనం న్యూస్) :** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ -143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్-143 టెంజూ జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టియుడబ్ల్యూజే హెచ్-143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణు లు మాట్లాడుతూ..

గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో.. అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.

కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఏ-143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రీ తిరుపతి గౌడ్, కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్, ఎన్డి తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్, చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్పాక అంజి, డీఎల్ఎన్ చారీ, ఉమేష్, షకీల్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక అందజేత..

**ఇల్లందకుంట, డిసెంబర్ 27 (మనం న్యూస్) :** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ను శనివారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు మర్యాదపూర్వకంగా కలిసి ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆలయ చైర్మన్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి రవికుమార్



**బెల్లంపల్లి, డిసెంబర్ 27, (మనం న్యూస్) :** బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను శనివారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ వార్షిక తనిఖీలు భాగంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో సందర్శించి సీఐ శ్రీనివాసరావు తో మాట్లాడారు. పోలీస్ సిబ్బంది వివరాలను, వారికి కావలసిన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్లో ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ స్వప్న తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ అనేది కీలకపాత్ర పోషిస్తుందని, వచ్చిన ప్రతి ఫిర్యాదుదారున్ని ఆత్మీయతతో పలకరించి, వారి సమస్యను పరిష్కరించే భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన డీడీసీ, సస్పెక్ట్ సీట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. సంవత్సరంలో నమోదు కేసుల వివరాలు, ఎన్ని కేసులు చార్జి షీట్ వేయబడ్డాయి. ఎన్ని పెండింగ్లో ఉన్నాయో వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకల్లో లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అందరూ కూడా అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.

## జాతీయం- అంతర్జాతీయం



# ఇద్దరమ్మాయిల ప్రేమపెళ్లి

### గ్యాస్‌స్టవ్ చుట్టూ ఏడడుగులు!

**పాట్నా , డిసెంబర్ 27:** బిహార్‌లోని మధేపురా జిల్లా వేర్వేరు గ్రామాలకు చెందిన ఇద్దరు యువతులు వివాహబంధంతో ఒక్కటయ్యారు. పూజా గుప్తా (21), కాజల్ కుమారి (18)లకు సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. సుపాల్ పట్టణంలోని ఓ మాల్లో పనిచేస్తున్న వీరిద్దరూ కలిసి జీవించాలని నిశ్చయించుకొని కాళీమాత మందిరంలో పెళ్లి చేసుకున్నారు. హోమానికి బదులుగా గ్యాస్‌స్టవ్ చుట్టూ ఏడడుగులు వేశారు. యువతులిద్దరూ తమ పెళ్లి వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో వైరల్గా మారింది.

# అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్ వే సొరంగం ప్రారంభించిన చైనా



**బీజింగ్, డిసెంబర్ 27 :** ప్రపంచంలోకెల్లా అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్ వే సొరంగాన్ని చైనా ప్రారంభించింది. 'తియాన్షన్ షెంగ్లీ'గా దానికి నామకరణం చేశారు. ఈ సొరంగం పొడవు 22.13 కిలోమీటర్లు. వాయవ్య చైనాలోని షింజియాంగ్ యూగర్ అటానమస్ రీజియన్‌లో సెంట్రల్ తియాన్షన్ పర్వతాల గుండా ఇది వెళ్తుంది. ఆ పర్వతాల్లో గంటల పాటు పట్టే ప్రయాణ సమయాన్ని తియాన్షన్ షెంగ్లీ సొరంగం 20 నిమిషాలకు తగ్గిస్తుంది. 324.7 కిలోమీటర్ల పొడవైన జీ0711 ఉరుమ్కీ-యులి ఎక్స్‌ప్రెస్ వేలో భాగంగా దీన్ని నిర్మించారు.

# మత ప్రబోధకుడికి సాగిలపడ్డ ప్రభుత్వం

- కాంగ్రెస్ విమర్శ

**రాయ్‌పూర్, డిసెంబర్ 27:** బాగేశ్వర్ బాబాగా ప్రచారంలో ఉన్న ధీరేంద్ర కృష్ణశాస్త్రి ఛత్తీస్‌గఢ్ పర్యటన ఆ రాష్ట్ర రాజకీయాల్లో వివాదానికి దారితీసింది. రాష్ట్ర పర్యటన సమయంలో బాగేశ్వర్ బాబా ప్రభుత్వ విమానంలో ప్రయాణించడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి.



మరోవైపు ఛత్తీస్‌గఢ్‌కు వచ్చిన ఆయనను ఆహ్వానించే క్రమంలో ఓ పోలీసు అధికారి బాబా కాళ్లకు నమస్కరిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో అదికాస్త తీవ్ర చర్చకు దారితీసింది.

వీడియోలో బాగేశ్వర్ బాబా రాయ్‌పూర్ విమానాశ్రయంలో విమానం దిగిన వెంటనే అక్కడ ఉన్న ఓ పోలీసు అధికారి షూ, టోపీ తీసి బాబా కాళ్లకు నమస్కరించినట్లు కనిపిస్తోంది. పోలీసు అధికారి ఈవిధంగా మత ప్రబోధకుడి కాళ్లకు నమస్కరించడం సరైన చర్య కాదని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. ఎలాంటి అధికారిక, రాజ్యాంగపరమైన పదవి లేని బాగేశ్వర్ బాబా ప్రయాణానికి ప్రభుత్వ విమానాలను ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. ప్రజల నుంచి పన్ను రూపంలో వచ్చిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అనవసర ఖర్చులకు ఉపయోగిస్తోందని మండిపడ్డారు. పోలీసు అధికారిపై వస్తున్న విమర్శలపై రాయ్‌పూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లాల్ ఉమేద్ సింగ్ దైనిక్ భాస్కర్ స్పందిస్తూ.. ఘటన జరిగిన సమయంలో పోలీసు అధికారి పూర్తి యూనిఫాంలో లేరని.. అప్పటికే అతడు తన టోపీ, షూ తీసివేసినందున సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించినట్లు కాదన్నారు.

# బంగ్లాలో ఉద్రిక్తతలు.. రాక్‌స్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి..!

**బంగ్లాదేశ్, డిసెంబర్ 27 :** బంగ్లాదేశ్‌లో ప్రముఖ రాక్‌స్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి జరిగింది. షో ప్రారంభానికి ముందే కొంతమంది ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్వాహకులు షోను రద్దు చేశారు. ఈ దాడిలో 20 మంది గాయపడినట్లు తెలుస్తోంది.

ఫరీదాపూర్‌లో ఓ పాఠశాల 185వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులోభాగంగా బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ గాయకుడు జేమ్స్ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. పూర్వ విద్యార్థులతో సహా వేలాది మంది ఇందులో పాల్గొనేందుకు వచ్చారు. అయితే, ఈ కాన్సర్ట్ ప్రారంభానికి ముందు.. ఉన్నట్టుండి ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. భద్రతా సిబ్బంది వారిని ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ.. సాధ్యం కాలేదు. కాన్సర్ట్‌కు వచ్చిన వారిపై ఆందోళనకారులు రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. దీంతో పలువురు పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు.

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని నిరసనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. భద్రతా కారణాల రీత్యా కాన్సర్ట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆందోళనకారుల దాడి నుంచి గాయకుడు జేమ్స్ త్రుటిలో తప్పించుకున్నారు. ఉద్రిక్తతలు మొదలవగానే భద్రతా సిబ్బంది ఆయన్ను అక్కడినుంచి తరలించారు. జేమ్స్, ఆయన సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.



# కెనడాలోని భారతీయ మహిళలకు.. 'వన్ స్టాప్ సెంటర్'

**ఒట్టావా, డిసెంబర్ 27 :** కెనడాలో ఆపదలో ఉన్న భారతీయ మహిళల కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటైంది. వీరికోసం ''వన్ స్టాప్ సెంటర్ ఫర్ వుమెన్''ను ప్రారంభించినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ వెల్లడించింది. 24 గంటలపాటు అందుబాటులో ఉండే విధంగా హెల్ప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

గృహ హింస, దాడి, కుటుంబ వివాదాలు, దోపిడీ, న్యాయపరమైన సవాళ్లు ఎదుర్కొనే భారత పాస్‌పోర్టు కలిగిన మహిళలకు క్లిష్టమైన, సకాలంలో తోడుగా నిలిచే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీని ద్వారా బాధిత మహిళలకు తక్షణమే కౌన్సిలింగ్ ఇవ్వడం, మానసిక-సామాజిక మద్దతు అందించడం, ఆయా విభాగాల సమన్వయంతో చట్టపరమైన సాయం, సలహాలు అందిస్తామని వెల్లడించింది. కెనడా చట్టాలకు లోబడి ఓఎస్సీడబ్ల్యూ తోడ్పాటు అందిస్తుందని కార్యాలయవర్గాలు తెలిపాయి. మహిళా అధికారిణి నేతృత్వంలో ఈ కేంద్ర నిర్వహణ ఉంటుందని, వీటికి సంబంధించిన కాంటాక్టు వివరాలు కాన్సులేట్ వెబ్‌సైట్‌లో ఉన్నాయని తెలిపింది.



# ఢిల్లీలో భారీ ఆపరేషన్

- 285 మంది అరెస్టు..!

**ఢిల్లీ, డిసెంబర్ 27 :** న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. భారీఎత్తున డ్రగ్స్‌తోపాటు 40కి పైగా ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈనేపథ్యంలో 285 మందిని అరెస్టు చేశారు.

'ఆపరేషన్ ఆఘాత్ 3.0' పేరిట ఆగ్నేయ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పోలీసులు అర్ధరాత్రి వేళ తనిఖీలు చేపట్టారు. వీధి రౌడీలు, నేరస్థులతో సంబంధం ఉన్న అనుమానితులే లక్ష్యంగా తనిఖీలు చేశారు. కొత్త సంవత్సర వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దీన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఆపరేషన్‌లో భాగంగా దాదాపు 285 మందిని అరెస్టు చేశామని.. మరో 504 మందిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. వారినుంచి దేశీయంగా తయారుచేసిన 21 పిస్టల్స్, 20 తూటాలు, 27 కత్తులతో పాటు పెద్దఎత్తున మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుల నుంచి దాదాపు రూ.2 లక్షలు పట్టుకున్నట్లు వివరించారు. ఈ క్రమంలో 310 మొబైల్ ఫోన్లు, 231 ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నామని.. ఇవన్నీ దొంగిలించిన వస్తువులుగా గుర్తించామని పేర్కొన్నారు.

# ట్రంప్-జెలెన్‌స్కీ భేటీ వేళ

### క్షిపణులతో విరుచుకుపడిన రష్యా

**కీవ్, డిసెంబర్ 27:** ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడులు చేసింది. రాజధాని నగరం కీవ్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఉక్రెయిన్ ఇంధన, మిలిటరీ సదుపాయాలే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కీవ్ తమ దేశంలోని జనావాసాలపై చేసిన దాడులకు ప్రతీకారమని తెలిపింది. ఈ భారీ దాడిలో మొత్తం 500 డ్రోన్లు, 40 క్షిపణులను రష్యా ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. 27 మంది గాయపడ్డారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఫ్లోరిడాలో ఆదివారం భేటీ కానున్న సంగతి తెలిసిందే. శాంతి ఒప్పందానికి సంబంధించిన కొన్ని పత్రాలు పూర్తిగా సిద్ధమయ్యాయని, మరికొన్ని తుది దశకు చేరుకున్నట్టు తెలుస్తోంది. ఈ భేటీ నేపథ్యంలో క్షిపణులతో రష్యా విరుచుకుపడటం గమనార్హం.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



- పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలి
- స్కూల్లో మాలిక మౌలిక వసతులు అన్నీ కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,డిసెంబర్ 27 (మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బి సి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు.వచ్చే విద్యా సంవత్సరం అకాడమీ జూన్ లో ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు,విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాల తో సహా పూర్తి చేయాలని ఇంజనీర్,కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు.ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని,అలాగే పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం , ఇంజినీర్,కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి నష్టపరిహారం చెల్లించాలని రాస్తారోకో

**తిరుమలగిరి డిసెంబర్ 27 (మనం న్యూస్):** మండలంలోని తొండ గ్రామం దగ్గర జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొమ్ము సురేష్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని తిరుమలగిరి మండల కేంద్రంలోని సూర్యాపేట జనగాం రోడ్డు పైన పోలీస్ స్టేషన్ ముందు బంధువులు శనివారం రాస్తారో నిర్వహించారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు విరమించేది లేదంటూ మృతుడి బంధువుల ఆందోళన చేశారు. మండలం మామిడాల గ్రామానికి చెందిన యువకుడు శుక్రవారం రాత్రి మండల పరిధిలోని తొండ గ్రామ శివారులోకారు బైక్ ను ఢీకొట్టిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి బంధువులు, గ్రామస్థులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.బంధువులు పట్టుబట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళన కారులకు పోలీసులు నచ్చజెప్పే



ప్రయత్నం చేసి విఫలమయ్యారు. సమాచారం అందుకున్న నాగారం సీఐ నాగేశ్వరరావు,తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు.కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా,ఆందోళనకారులు వినకపోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాస్తారోకో కారణంగా కొంతసేపు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు,వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**దళిత సంఘాల నేతల మద్దతు.....**

మృతుడి బంధువుల రాస్తారోకో కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు, బహుజన యుద్ధనౌక ప్రజా గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రమాదం పేరుతో నిర్లక్ష్యం చేయడం సహించేది లేదు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది అని వారు స్పష్టం చేశారు. ₹ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్. మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ప్రమాదానికి గల పూర్తి వివరాలు బయటకు రావాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

**పరిస్థితిపై పోలీసుల నిఘా**

పరిస్థితి మరింత ఉద్రిక్తం కాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని, కేసును నిష్పక్షపాతంగా విచారిస్తామని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో తిరుమలగిరి మండలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలన్న డిమాండ్ మరింత ఉధృతంగా మారింది.

## ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు



**చిలుకూరు, డిసెంబర్ 27 (మనం న్యూస్):** కర్ల రాజేష్ మృతికి కారుకులైన చిలుకూరు ఎస్ఐను సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమాలు చేస్తామని ఎంఎస్ఫీ జాతీయ నాయకులు వంగూరి ఆనంధరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు. శనివారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం కూడ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ మృతదేహంను రీపోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేయాలని అన్నారు. పోలీసులు ముమ్మటికి రాజేష్ను లాకప్ డెత్ చేశారని అన్నారు. కేసులో నిర్లక్ష్య వహించిన ఎస్పీ, డీఎస్పీలపై కూడ చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చిలుకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మల్లేపంగు సూరిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్దెల శ్రీను, ఆశోక్, అంజి, వీరబాబు, చందు, సాయి, కార్తిక్, ప్రశాంత్, నరసింహారావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అదైనా పడొద్దు కష్టపడ్డ వారికి పదవి దక్కుతుంది

- అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ జిల్లా కమిటీ కూర్పు
- బిఆర్ఎస్‌లో కమిటీలు లేకుండానే గులాంగిరి
- ఆ ముగ్గురిని మించిన తిమింగలం సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి
- పిసిసి పరిశీలకులు బిజ్జి శత్రు రావు, మానాల మోహన్ రెడ్డి




**సూర్యాపేట డిసెంబర్ 27 (మనం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ...జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు. అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాం గిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు. నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20% పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు. లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు.పదేండ్లలో జరిగిన అవినీతిలో జగదీష్ రెడ్డికి కూడా భాగం ఉందని సామాన్య వ్యక్తిగా ఉన్న జగదీష్ రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుస్సా రామలింగయ్య మరణం బాధాకరం

**చిలుకూరు, డిసెంబర్ 26 (మనం న్యూస్):** ఆచార్యుల గూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎన్ఎస్పి ఉద్యోగి దుస్సా రామలింగయ్య మరణం ఎంతో బాధాకరం అని సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం, మరియు ముదిరాజ్ సంఘం నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాస్ అన్నారు . ఆయన పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు వృత్తిలో అంకిత భావంతో పనిచేసేవారని అందరితో కలివిడిగా ఉండేవాడని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ చింతారెడ్డి లక్ష్మారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సా రెడ్డి నర్సిరెడ్డి, మహిళారి శెట్టి వెంకయ్య, మునగాల సైదిరెడ్డి, దుస్స చిన్న వీరయ్య, ఆకుల నాగేశ్వరరావు, బొడ్డుపల్లి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## కాపుగల్లు పీహెచ్ సి డాక్టర్‌గా డాక్టర్ యశ్వంత్ కుమార్



**కోదాడ, డిసెంబర్ 27(మనం న్యూస్):** మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ గా డాక్టర్ యశ్వంత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టినారు. గతంలో మోతేలో విధులు నిర్వహించి కాపగలు ప్రజా వైద్యశాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుగల్లు ప్రజా వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్యంకోసం నేను మా స్టాఫ్ సహకారంతో నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నది కావున ప్రజలు ప్రభుత్వ వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో విధులు నిర్వహించిన డాక్టర్ ధర్మతేజ ఆర్బిఎస్కే కు వెళ్లడం జరిగింది.

## బీసీ హక్కుల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

**సూర్యాపేట డిసెంబర్ 27 (మనం ప్రతినిధి):** రానున్న మున్సిపల్. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం ధర్మభిక్షం భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా స్థాయి ముఖ్య నేతల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అటు కాంగ్రెస్ ఇటు బిజెపి రెండు పార్టీలు కూడా తీవ్రంగా బీసీలను మోసం చేశాయని, అయినప్పటికీ బీసీలు స్థానిక సంస్థలో 50% సీట్లు గెలిచి బీసీ సత్తా చాటారని, అయినప్పటికీ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ ఇంకా సజీవంగానే ఉన్నదని,, రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ తన నిబద్ధతను చాటుకోవాలనిబిజెపి కూడా బీసీ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కృషి చేయాలన కోరారు.ఈ డిమాండ్ పట్ల బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అందుకు తమ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నవి, ఈనెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు మరియు ఆర్డీవో కార్యాలయాల ముందు బీసీ రిజర్వేషన్ సాధన కొరకై ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశానికి సంఘం అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షత వహించటం జరిగింది ఈ సమావేశంలో. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకురాలు దేశగాని హేమలత పాల్గొన్నారు.



## గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

- నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి
- ధూపహాడ్ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు
- పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న

**పెన్ పహాడ్ డిసెంబర్ 27 (మనం న్యూస్):** మండలంలోని ధూపహాడ్, న్యూ బంజారా హిల్స్, ఎల్లప్పకుంట, గుడిబండ తండా గ్రామాల్లో గొర్రెలకు మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను శనివారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ధూపహాడ్ సర్పంచ్ నన్నేపంగ కమలమ్మ సైదులు, మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల,మేకల పెంపకం దారులు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఈ మందులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు పైన తెలిపిన గ్రామాల్లో1600 గొర్రెలకు, 350 మేకలకు ఈ నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు మాతంగి సైదులు, దూదిపాల నగేష్, సిబ్బంది జుబేర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురం నుండి సీతరాంపురం రోడ్డులో కంపచెట్లు తొలగింపు



**చిలుకూరు, డిసెంబర్ 27 (మనం న్యూస్):** మండలంలోని నారాయణపురం గ్రామంకు చెందిన సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు శనివారం నారాయణపురం నుండి సీతరాంపురం వెళ్ళ దారిలో రోడ్డుకు అడ్డుగా కంపచెట్లు ఏపుగా పెరగడం వల్లన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో సొంత డబ్బులతో కంపచెట్లు తొలగింపు కార్యక్రమంను చేపట్టినారు. పనులు ప్రారంభించిన అనంతరం ఆమే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గండ్రా లింగస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.




## బిజెపి ఎమ్మెల్యే సింగర్ విడుదలను వ్యతిరేకిస్తూ పిఓడబ్ల్యు నిరసన

**కొత్తగూడెం, డిసెంబర్ 27(మనం న్యూస్) :** ఉత్తరప్రదేశ్లో 2017లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి, బాలిక తండ్రిని హత్య చేసిన బిజెపి ఎమ్మెల్యే కులదీప్ సెంగర్ ను సుప్రీంకోర్టు ఏ శిక్ష లేకుండా విడుదల చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకురాలు సాయి బాను తీవ్రంగా ఖండించారు. బిజెపి ఎమ్మెల్యేకు ఢిల్లీ కోర్టు, సుప్రీంకోర్టు కోర్టులు అండగా నిలబడ్డాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ మేరకు శనివారం కొత్తగూడెంలో నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని నిరసిస్తూ బాధితుల కుటుంబానికి న్యాయంగా అండగా నిలబడాలని కోరారు. నేరస్తుడైన బిజెపి ఎమ్మెల్యే కురదీప్ సింగర్ ను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య నాగమణి కరుణ రాజేశ్వరి లక్ష్మి మంగ లత ఆదిలక్ష్మి కళ్యాణి పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా సమావేశం జయప్రదం చేయండి



**సూర్యాపేట డిసెంబర్ 27 (మనం ప్రతినిధి):** ఈ నెల డిసెంబర్ 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాలి వీరభద్రయ్య ఫంక్షన్ హాల్ (జి.వి.వి గార్డెన్స్) లో జరిగే సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, కార్మిక చట్టాలను కాలరాస్తుందని ఆరోపించారు. దేశానికి తిండి పెట్టే రైతాంగానికి నష్టం కలిగించే విధంగా విద్యుత్ సవరణ చట్టం తీసుకొస్తుందన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ఇవ్వడం లేదన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వి బి జి రాంజీ బిల్లును తీసుకొస్తుందని ఈ బిల్లుతో కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఈనెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశనికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం తరపున గెలుపు పొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్నామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల జ్యోతి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి మెరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు చిన్న పంగనరసయ్య పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

- ఆమాట్ టాపర్స్‌కు ఘన సన్మానం
- గణితం ఒక జీవితం
- గణితంతోనే విజయాలు సాధ్యం
- గణితం జీవితాన్ని ప్రభావితం చేస్తుంది
- అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 (మనం న్యూస్) : గణిత శాస్త్రం చాలా కీలకమైనదని, పలు విజయాలకు నాంది పలుకుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి,నరేందర్ రెడ్డి స్థానిక గోదావరి రోడ్ లోని , అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్ లో వేడుకగా నిర్వహించినటువంటి ఆమాట్ టాపర్స్ కు సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుండి గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచుకొని నూతన ఒరవడికి నాంది పలికారని వారు చేసిన సేవలు చారిత్రాత్మకమని నేటికి నిష్ణాతులైన గణిత శాస్త్రవేత్తలు వారు రూపొందించిన సూత్రాలకు పరిష్కారం తెలుపలేకపోతున్నారని చెప్పారు తమిళనాడులో జన్మించిన రామానుజన్ యొక్క జీవిత చరిత్ర చాలా స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరు రామానుజన్ వలె



అంకిత భావాన్ని, ఏకాగ్రతను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని, విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక ఉండాలని గణిత శాస్త్రం ద్వారా వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ పరీక్షలలో ఘనవిజయం సాధిస్తారని,చక్కటి సాధన తో పాటు ఏకాగ్రత వహించిన వారికి గణితంలో అద్భుతాలు సృష్టించడమే కాకుండా అద్భుతమైన అవకాశాలను సైతం సొంతం చేసుకోవచ్చని రామానుజన్ బోధించినటువంటి విషయాలు చాలా అమూల్యమైనవని వారు రూపొందించినటువంటి



పలు సూత్రాలు నేటికీ ప్రపంచంలో కొనసాగడం వారి ఘనత మేధస్సుకు గొప్ప నిదర్శనమని, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీటు సాధించడమే లక్ష్యంగా గణితం బోధించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహింపబడినటువంటి గణిత ప్రతిభా పరీక్షలో గెలుపొందిన వారికి సన్మానం చేయడం జరుగుతుందని,గణిత శాస్త్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధానంగా రామానుజన జీవితం, మార్గదర్శకం నాటిక ఆలోచింపచేసింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడినటువంటి ఆమాట్ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఈ విజయ పరంపరను కొనసాగించాలని తల్లిదండ్రులకు కీర్తి తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వివిధ పాఠశాలల యజమాన్యాలు, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ నేతలు



భీమదేవరపల్లి డిసెంబర్ 27 మనం న్యూస్: గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం రోజునమంత్రిక్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు చేరడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితమై గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరామని గట్ల నర్సింగా పూర్ నాయకులు తెలిపారు. మంద శ్రీధర్ గౌడ్, అంగడి చంద్రబాబు, వల్లపు కుమారస్వామి, మాడుగుల మొగిలి, బొల్లంపల్లి జోసెఫ్, మిట్టపల్లి జనార్ధన్, అంబాల పెదబాబు, గట్టు వీరయ్య, కవ్వంపల్లి నరసయ్య, అంబాల వెంకటయ్య, ఆనందం, అంబాల రాధా, చినబాబు తదితర బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# శత వార్షికోత్సవ వేడుకలు... కార్మికులకు సన్మానం

- కార్మికుడు నీలం బిక్షపతిని సత్కరించిన
- ఏఐటీయూసీ ప్రతినిధులు

గోదావరిఖని, డిసెంబర్ 27 (మనం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవ వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలో ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికుడు నీలం బిక్షపతి చేసిన సేవలకు గుర్తింపుగా ఏఐటీయూసీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ లు బిక్షపతికి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద ఏళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తోందని కొనియాడారు. సమాజ సేవలో, వృత్తి ధర్మంలో నిబద్ధతతో పనిచేసే కార్మికులను గౌరవించుకోవడం పార్టీ సంప్రదాయమని, ప్రభుత్వ మెడికల్ కళాశాల వంటి కీలక సంస్థల్లో కార్మికుల పాత్ర ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, వివిధ విభాగాల కార్మికులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్ మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రేగొండ,డిసెంబర్27( మనం న్యూస్ ): రేగొండ మండల కేంద్రానికి చెందిన యం డి. రాజాసాహెబ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్నీ పరామర్శించి రూ. 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్, నాయకులు గండి శంకర్, మాడగాని శంకర్, పాలకుర్తి బొందయ్య,గండి తిరుపతి, వడ్లకొండ రమేష్, మైనార్టీ నాయకులు ఎండి అక్బర్, ఎండి తాజుద్దీన్, ఎండి అఫ్జల్, ఎండి రాయసాబ్, ఎండి బాబు, మైనుద్దీన్ బాషా, మోటపోతుల సంతోష్, గుండెబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా పట్టించుకోని అధికారులు..

- నిర్లక్ష్యంగా ..... పల్లె దవఖాన
- ప్రజా ఆరోగ్యంతో... చెలగాటం
- నిర్లక్ష్యానికి నిదర్శనం.... శ్రీనివాస్ నగర్

భీమదేవరపల్లి డిసెంబర్ 27 మనం న్యూస్: నిర్లక్ష్యానికిమేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులోని నిదర్శనంగా నిలిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయం లో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన పల్లె దవకాన ముల్కనూర్ లోని శ్రీనివాస్ నగర్ లో దర్శనమిస్తుంది. శ్రీనివాస నగర్ కాలనీలో 3000 జనాభా 1500 ఓటర్లు కలిగిన కాలనీలో అధికారులు పాలకులు అభివృద్ధిని తుంగలో తొక్కారు. ఈ కాలనీ లోని ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు పల్లె దవకాన భవనాన్ని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు నిత్యం కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తారు. వీరు అనారోగ్య పాలైతే ఉచిత వైద్య సేవలు అందించేందుకు అసంపూర్తి నిర్మాణంతో



ఉన్న పల్లె దావకానల్లో సౌకర్యాలు లేక నిరాశ చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని అసంపూర్తి నిర్మాణంతో ఉన్న పల్లె దవకానా లో ప్రారంభించి వైద్య సేవలు అందేలా చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత స్థానిక వాసులు వేడుకుంటున్నారు.

**మౌలిక సదుపాయాల లేక అంగన్వాడీ నిర్వహణ:**

శ్రీనివాస్ నగర్ లో ఉన్న ముల్కనూర్ -2 అంగన్వాడి కేంద్రం గత పది సంవత్సరాల క్రితం



నిర్మించడం జరిగిందని కానీ మరుగుదొడ్లు లేక అంగన్వాడి పిల్లలు, సిబ్బంది అవస్థలు పడుతున్నారని స్థానికులుఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నాను. .మురుగు కాలువలు లేక ఇబ్బందులు: శ్రీనివాస్ నగర్ లోని కాలనీలో మురుగు కాలువ లేక ఇంటి ముందే మురుగునీరు నిల్వ ఉండి అనారోగ్యానికి గురి అవుతున్నారు. మురుగు కాలువలు ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



వర్ధన్నపేట , డిసెంబర్ 27, మనం న్యూస్ : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బచ్చల సాయిలు సతీమణి బచ్చల లలిత నిన్న గుండెపోటుతో మరణించగా శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం ఐనవోలు మండల పరిధిలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొట్టే మణెమ్మ నిన్న అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన ముత్తినేని వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చులు వివరాలు సమర్పించకపోతే ఆనర్వత వేటు తప్పదు

- ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

పర్వతగిరి డిసెంబర్ 27 ( మనం న్యూస్ ): పర్వతగిరి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలు తప్పకుండా ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఎన్నికల ఖర్చుల వివరాలు ( లిఖితపూర్వకముగా ) తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోపు ఖర్చుల వివరాలు సమర్పించకపోతే ఎన్నికల్లో గెలుపొందినప్పటికీ అభ్యర్థులు అనర్వతకు గురయ్యే అవకాశం ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు అలసత్వం వహించకుండా వెంటనే తమ ఖర్చుల వివరాలు



సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు . ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత నిబంధనల అమలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



రేగొండ డిసెంబర్ 27.. మనం న్యూస్: రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఎస్ డీ ఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నూతనంగా నిర్మించిన పూజారుల వసతి గృహము మరియు అన్నదాన సత్రముల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, శాస్త్రోక్తంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక సేవకు నిలయాలుగా ఉండాలని తెలిపారు. పూజారుల సౌకర్యార్థం వసతి గృహము ఏర్పాటు చేయడం అభినందనీయమని, అలాగే భక్తులకు అన్నదానం అందించే సత్రం ద్వారా సేవాభావం మరింత పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పూజారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సదుపాయాలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్... రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్



పార్టీ ముఖ్య నేత, రంగయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు పుల్లూరి బాపురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.టోర్నమెంట్ ప్రారంభానికి ముందు క్రీడాకారులతో పరిచయం చేసుకుని, వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రేగొండ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి. విజన్ రావు, భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు. కిష్టయ్య,.రేగొండ మండల కమిటీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, మైస బిక్షపతి,మేకల బిక్షపతి,పున్నం రవి,రేగొండ స్థానిక గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు నాయకులు, క్రికెట్ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే క్యాంపు ఎంపికైన ఎన్ సి సి కేడెట్ అభిరామ్



ఎలిగేడు డిసెంబర్ 27 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి నాగరాజు శివజ్యోతి ల కుమారుడు అక్కినపల్లి అభిరామ్ జనవరి 2026 న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే క్యాంపు( ఆర్.డి. సి) కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో తమ క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తిని ప్రదర్శించనున్నారు. అభిరామ్ ఎంపిక ఆయన యొక్క అంకితభావం క్రమశిక్షణ, కఠిన శ్రమకు నిదర్శనమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభిరామ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి రామ్ రెడ్డి

**పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీసులకు పలు సూచనలు**

**న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి**

పెద్దపల్లి డిసెంబర్ 27 (మనం ప్రతినిధి): పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను డిసిపి రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని ,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీజే సౌండ్ పెట్టి ఇతరులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ,ఎస్సై లక్ష్మణరావు ,రూరల్ ఎస్సై మల్లేష్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

- పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వెంకట్రావు పల్లె సర్పంచ్ కుల్ల పావని - యాకాంతం

వర్ధన్నపేట , డిసెంబర్ 27 , మనం న్యూస్ : మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామపంచాయతీ పరిధిలో పశు వైద్యుడు జూనియర్ వెటర్నరీ డాక్టర్ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గొర్రెలు మేకల కి ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్



కుల్ల పావని - యాకాంతం గ్రామ ఉప సర్పంచ్ గొలుసుల మహేందర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కుల్ల పావని - యాకాంతం మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులు జీవాలకి సకాలంలో నట్టల మందులు వేసి పురుగులు, బద్దె పురుగులు ఇతర పరాన్న జీవులను నిర్మూలించాలి. ఇది జీవాల ఎదుగుదలకు తోడ్పడుతుంది. కావున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఈ ఉచిత నట్టల నివారణ మందులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొలుసుల వీరన్న, సాయిలు, సంపత్, గొర్రెల పెంపకదారులు మద్యబోయిన కుమార్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# 2025 సంవత్సరంలో టాప్ తెలుగు హీరో ఎవరో తెలుసా?

2025 ఏడాది ముగింపుకు చేరుకుంటుండగా, ఈ ఏడాది డిజిటల్ ప్రపంచంలో టాలీవుడ్ ను శాసించిన హీరోలెవరో గూగుల్ సెర్చ్ ట్రెండ్స్ ద్వారా వెల్లడయ్యాయి. ఈ జాబితాలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తొలి స్థానంలో నిలిచి, ఆన్ లైన్ లో తన ప్రభావాన్ని మరోసారి రుజువు చేసుకున్నారు. 'పుష్ప-2: ది రూల్' సినిమా సాధించిన సుమారు రూ. 1800 కోట్ల భారీ వసూళ్లు, దాని చుట్టూ ఏర్పడిన హడావుడి కారణంగా బన్నీ ఏడాది పొడవునా వార్తల్లో నిలిచారు.



అంతేకాదు, అట్లీతో తెరకెక్కబోయే 'అఅ22', త్రివిక్రమ్‌తో చేయనున్న కొత్త ప్రాజెక్టులపై ఉన్న అంచనాలు కూడా నెటిజన్లను అల్లు అర్జున్ పేరు కోసం ఎక్కువగా సెర్చ్ చేయించేలా చేశాయి. ఈ లిస్ట్ లో రెండో స్థానాన్ని రెబల్ స్టార్ ప్రభాస్ కైవసం చేసుకున్నారు. 'కల్కి 2', 'స్పిరిట్' వంటి భారీ చిత్రాలకు సంబంధించిన అప్ డేట్స్ ప్రభాస్ ను నిరంతరం ట్రెండింగ్ లో ఉంచాయి.

ఆ తర్వాత సూపర్ స్టార్ మహేష్ బాబు మూడో స్థానంలో, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నాలుగో స్థానంలో, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ఐదో స్థానంలో నిలిచారు. మొత్తంగా 2025లో టాలీవుడ్ హీరోలు బాక్సాఫీస్ వద్ద మాత్రమే కాకుండా, సెర్చ్ ఇంజిన్లలోనూ తమ హవాను స్పష్టంగా చూపించారు.

# ఒకే ఇమేజ్‌కు పరిమితం కావాలనుకోవట్లేదు!



''ఒక నటిగా ఎలాంటి పాత్రలోనైనా నటించగలదు అని ప్రేక్షకులు అనుకోవాలని కోరుకుంటున్నా''ని అంటోంది కథానాయిక రష్మిక. 'ఛావా', 'కుబేర', 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి బ్లాక్ బస్టర్ హిట్ లను తన ఖాతాలో వేసుకొని ఈ ఏడాదికి గుడ్ బై చెప్పేసిందామె. వరుస చిత్రాలతో జోరుమీదున్న ఈ తార.. త్వరలో 'మైసా' అనే నాయికా ప్రాధాన్య చిత్రంతో తెరపైకి రావడానికి సన్నద్ధమవుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక.. ఈ ఏడాదికి ముగింపు పలకడం, రాబోయే పలు భాషల్లో నటించడం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

''ఈ ఏడాది గురించి చెప్పాలంటే.. చాలా గర్వపడుతున్నా. ప్రతి సంవత్సరం ఇలాగే ఉంటుందని కాదు.. కానీ 2025 విజయవంతంగా గడిచింది. బహుశా భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా మెరుగుపడవచ్చు. లేదంటే అలాగే ఉండొచ్చు. కానీ నేను చేసిన అన్ని పనులకు.. నా స్నేహితులు, కుటుంబం సంతోషంగా ఉండటం చూశాను. ఆ ఆనందం నాపై ప్రభావితం చూపిస్తుంది. 2025లో నేను అందుకున్న ప్రతిదానికీ గర్వంగా, సంతృప్తిగా ప్రేక్షకుల నుంచి అపారమైన ప్రేమను పొందాను''.

**అందుకే దర్శకులకు లొంగిపోతా**

''నేను ఒక నటిని.. ఎంటర్ టైనర్ ని అనే విషయం నాకు బాగా తెలుసు. నేను ప్రేక్షకులను అలరించాలనుకుంటున్నా. ఒకే ఇమేజ్ కు పరిమితం కాకుండా.. నాలోని విభిన్న వ్యక్తిత్వాలను, కోణాలను అన్వేషించాలనుకుంటున్నా. నన్ను కేవలం మంచి అమ్మాయిగా, అమాయకపు అమ్మాయిగా, సరదా, చెడ్డ స్త్రీగా మాత్రమే చూడకూడదని కోరుకుంటున్నా. నటిగా నా వ్యక్తిత్వానికి, నిజ జీవితంలో నేను ఎలా ఉంటానో అనే దానికి చాలా తేడా ఉంది. నన్ను నేను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ఎదుగుతూ ఉండే వ్యక్తిగా ప్రేక్షకులు గుర్తించాలని ఆశిస్తున్నా. అందుకే దర్శకులకు, రచయితలకు పూర్తిగా లొంగిపోతా. వారు రాసిన కథ నాకు నచ్చితే.. నమ్మకంగా అనిపిస్తే.. ఆ చిత్రానికి నన్ను పూర్తిగా అంకితం చేస్తాను''.

**ఏ పరిశ్రమను తేలికగా తీసుకోను**

''భాషతో సంబంధం లేకుండా పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉంది. కన్నడ, తెలుగు, తమిళ, హిందీ ఇలా ఏ పరిశ్రమను కూడా తేలికగా తీసుకోను. నన్ను నిజంగా అదృష్టవంతురాలిగా భావిస్తా. ఒక సినిమాని అంగీకరించినప్పుడు వందశాతం పని చేస్తా. తెలుగు చిత్రంలో పనిచేస్తున్నప్పుడు.. పూర్తిగా అక్కడే ఉంటా. తమిళ, హిందీ, కన్నడ విషయంలో కూడా అంతే. ఈ ప్రయాణంలో దర్శకులు, నిర్మాతల నుంచి ప్రతి విభాగం వరకు అద్భుతమైన బృందాలతో పనిచేయడం గొప్ప విషయం. వారి సహాయంతోనే నేను ముందుకు సాగుతున్నా''.

**ప్రతిదీ అనుభవంతోనే నేర్చుకున్నా**

''నటిగా ఇప్పటి వరకు నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూస్తే సంతోషంగా ఉంది. కొన్ని అలవాట్లు, నమ్మకాల మధ్య పెరిగాను. నా ప్రదర్శనల ద్వారా, జీవితంలోని నా అనుభవాల ద్వారా చాలా నేర్చుకున్నా. అవన్నీ ఎలా ఉండాలనుకున్నానో అలాంటి మహిళగా నన్ను మార్చాయి. బాల్యం నుంచి ఆందోళన, అభద్రత లాంటి ఎన్నో అంతర్గత పోరాటాలను ఎదుర్కొన్నా. వాటిని అధిగమిస్తూ.. నెమ్మదిగా, స్థిరంగా పనిచేయడం వల్ల ఈరోజు నేను ఎవర్నినో చెప్పుకోగలుగుతున్నా. తరచూ నన్ను నేను నిశ్శబ్దంగా భుజం తట్టుకుంటా. ఇలాంటి మార్పులు ఇతరులకు చిన్నవిగా అనిపించినా.. నేను వాటిని అద్భుతంగా చూస్తాను''.

# ఫ్యాషన్ డ్రెస్‌లు ధరించడం తప్పు కాదు : నాగబాబు

మహిళల డ్రెస్ ల విషయంలో శివాజీ చేసిన కామెంట్స్ ను నాగబాబు తప్పు పట్టారు. సమాజం పురుషాధిక్య ఆలోచనలతో నడుస్తోందని వాటినుంచి బయటకు రావాలన్నారు. మోడ్రన్ దుస్తులు ధరించడం తప్పు కాదన్నారు. మహిళలపై జరుగుతోన్న అత్యాచారాలు వారి డ్రెస్ ల వల్ల కాదని.. మగవాళ్ల క్రూరత్వం వల్ల అని నాగబాబు అన్నారు. ఈ అంశంపై తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఇన్ స్టా వేదికగా సుదీర్ఘ వీడియో విడుదల చేశారు. ''నేను రాజకీయ నాయకుడిగానో, ఇండస్ట్రీకి చెందిన నటుడిగానో దీనిపై స్పందించడం లేదు.. ఒక సామాన్య వ్యక్తిగా దీని గురించి మాట్లాడుతున్నాను. అలాగని నేను శివాజీని టార్గెట్ చేయడం లేదు.. ఒకవేళ మీరు అలా అనుకుంటే నేనేం చేయలేను. ఆడపిల్లలు ఎలా ఉండాలి.. వాళ్లు ఎలాంటి దుస్తులు ధరించాలి.. ఏం మాట్లాడాలి.. ఏం మాట్లాడకూడదు అనే విషయాలపై ప్రతిఒక్కరూ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యానిస్తున్నారు. అలా కామెంట్స్ చేయడం రాజ్యాంగం ప్రకారం తప్పు. ఆడవాళ్లు ఇలాంటి డ్రెస్ లు మాత్రమే వేసుకోవాలి అని చెప్పడానికి మీకేం హక్కు ఉంది. ప్రతి ఆడపిల్లకు ఆత్మగౌరవం ఉంటుంది. ప్రపంచంలో ఫ్యాషన్ అనేక రకాలుగా మారుతూ ఉంటుంది. ప్రతి ఆడపిల్లను కుటుంబసభ్యురాలిలానే చూడండి. మగవారితో సమానంగా బతికే హక్కు మహిళలకు కూడా ఉంటుంది'' అని అన్నారు. ఇక ఆత్మరక్షణ కోసం ప్రత్యేక విద్య నేర్చుకోవాలని ఆడపిల్లలకు ఆయన సూచించారు. ''మీరు ఎలాంటి దుస్తులైనా ధరించండి. బయటకు వెళ్లేటప్పుడు మీ రక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి. నేను మగవాళ్లందరినీ తప్పుపట్టడం లేదు.. కొందరి గురించి మాత్రమే చెబుతున్నాను. ఆడవాళ్లను అవమానించిన వారు బాగు పడినట్లు ఎక్కడా లేదు. మహిళలకు నాలాంటి వారు ఎప్పుడూ అండగా ఉంటారు. ఇలాంటి అంశంపై స్పందించడం ప్రతిఒక్కరి బాధ్యత'' అని నాగబాబు చెప్పారు.



# మూడో టీ20లోనూ భారత్ ఘనవిజయం

మొదట టాస్ గెలిచి భారత్ ఫీల్డింగ్ ఎంచుకోవడం.. బౌలర్లు విజృంభించి శ్రీలంకను కట్టడి చేయడం.. అనంతరం బ్యాటర్లు చెలరేగి అలవోకగా ఛేదనను పూర్తి చేయడం.. వరుసగా మూడో మ్యాచ్ లోనూ ఇవే దృశ్యాలు పునరావృతమయ్యాయి. వేదిక మారినా ఫలితం మారలేదు. వన్డే ప్రపంచకప్ లో విజేతగా నిలిచిన తర్వాత ఆడిన తొలి సిరీస్ ను మరో రెండు మ్యాచ్ లు మిగిలుండగానే చేజిక్కించుకుంది హర్మన్ ప్రీత్ సేన.

శ్రీలంకతో టీ20 సిరీస్ లో భారత మహిళల జట్టుకు ఎదురే లేదు. హ్యాట్రిక్ విజయం సాధించిన హర్మన్ ప్రీత్ సేన.. అయిదు టీ20ల సిరీస్ ను మరో రెండు మ్యాచ్ లు మిగిలుండగానే 3-0తో చేజిక్కించుకుంది. శుక్రవారం తిరువనంతపురంలో జరిగిన మూడో టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట లంక 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులే చేయగలిగింది. రేణుక సింగ్ (4-1-21-4) అద్భుత గణాంకాలు నమోదు చేసింది. దీప్తి శర్మ (3/18) సైతం లంక పతనంలో కీలక పాత్ర పోషించింది. షెఫాలి వర్మ (79 నాటౌట్; 42 బంతుల్లో 11x4, 3x6) వరుసగా రెండో మ్యాచ్ లోనూ మెరుపు అర్ధశతకం సాధించడంతో లక్ష్యాన్ని భారత్ 13.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. నాలుగో టీ20 తిరువనంతపురంలోనే ఆదివారం జరుగుతుంది.



రేణుక, దీప్తి విజృంభణ: ప్రపంచకప్ తర్వాత భారత్ ఆడిన తొలి రెండు మ్యాచ్ ల్లో తుది జట్టులో లేని పేసర్ రేణుక సింగ్.. మూడో టీ20లో బరిలోకి దిగి లంకను వణికించింది. స్పిన్నర్ దీప్తి కూడా గొప్పగా బౌలింగ్ చేయడంతో లంక ఏ దశలోనూ మెరుగైన స్కోరు సాధించేలా కనిపించలేదు. తొలి 4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 25 పరుగులు చేసిన ఆ జట్టు.. దీప్తి వేసిన అయిదో ఓవర్లో కెప్టెన్ చమరి ఆటపట్టు వికెట్ను కోల్పోయింది. 12 బంతుల్లో 3 పరుగులే చేయయడంతో అసహనానికి గురై భారీ షాట్ కు ప్రయత్నించిన చమరి.. అమన్ జ్యోత్ కు క్యాచ్ ఇచ్చింది. తొలి స్పెల్ లో ఒక్క ఓవరే వేసి 12 పరుగులు ఇచ్చిన రేణుక.. ఆరో ఓవర్లో తిరిగి బౌలింగ్ కు వచ్చి లంకను గట్టి దెబ్బే తీసింది. ఒక ఎండ్ లో నిలకడగా ఆడుతున్న హాసిని (25)తో పాటు హర్షిత సమరవిక్రమ (2)లను ఆమె ఔట్ చేసింది. తన తర్వాతి ఓవర్లో నీలాక్షిక (4) వికెట్ ను సైతం రేణుకే పడగొట్టడంతో 10 ఓవర్లకు 45/4తో లంక పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కవిష (20), ఇమేషా (27) పోరాడడంతో లంక కాస్త పుంజుకుంది. అయితే కవిషను దీప్తి ఔట్ చేయగా.. రేణుక తన చివరి ఓవర్లో ఒక్క పరుగూ ఇవ్వకుండా ఇమేషా వికెట్ పడగొట్టింది. ఆఖర్లో కౌశిని (19) పోరాటంతో లంక స్కోరు వంద దాటింది. అనంతరం ఛేదనలో షెఫాలి దూకుడుగా ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. స్మృతి (1) వరుసగా మూడో మ్యాచ్ లోనూ నిరాశపరిచినా.. జెమీమా (9) కూడా ఎక్కువ సేపు నిలబడకపోయినా.. హర్మన్ ప్రీత్ (21 నాటౌట్)తో కలిసి షెఫాలి జట్టును గెలిపించింది. భారత్ కోల్పోయిన రెండు వికెట్లనూ కవిష (2/18)నే పడగొట్టింది.

టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ.. ప్రపంచ రికార్డును అందుకుంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా పేసర్ మెగాన్ షట్ (151)ను ఆమె సమం చేసింది. శ్రీలంకతో మూడో టీ20లో 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన దీప్తి.. షట్ రికార్డును చేరుకుంది. దీప్తి 131 టీ20ల్లో 18.73 సగటుతో 151 వికెట్లు తీసింది. షట్ కంటే దీప్తి 8 మ్యాచ్ లు ఎక్కువ ఆడింది. మొత్తంగా మహిళల క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తి (333) మూడో స్థానంలో ఉంది. జులన్ గోస్వామి (భారత్-355), కేథరిన్ బ్రంట్ (ఇంగ్లాండ్-335) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శ్రీలంకతో టీ20 సిరీస్ ముగిసేలోపు ఆమె రెండో స్థానానికి చేరుకోవచ్చు.

శ్రీలంక ఇన్నింగ్స్: హాసిని పెరీరా (సి) దీప్తి (బి) రేణుక 25; చమరి ఆటపట్టు (సి) హర్మన్ ప్రీత్ (బి) దీప్తి 3; హర్షిత సమరవిక్రమ (సి) అండ్ (బి) రేణుక 2; ఇమేషా (సి) జెమీమా (బి) రేణుక 27; నీలాక్షిక ఎల్బీ (బి) రేణుక 4; కవిష (సి) అమన్ జ్యోత్ (బి) దీప్తి 20; కౌషిని నాటౌట్ 19; మల్షా (బి) దీప్తి 5; మల్కి నాటౌట్ 1; ఎక్స్ ట్రాలు 6 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 112; వికెట్ల పతనం: 1-25, 2-31, 3-32, 4-45, 5-85, 6-90, 7-98; బౌలింగ్: రేణుక సింగ్ 4-1-21-4; క్రాంతి గౌడ్ 4-0-22-0; దీప్తి శర్మ 4-0-18-3; వైష్ణవి శర్మ 3-0-14-0; అమన్ జ్యోత్ 4-0-23-0; శ్రీ చరణి 1-0-11-0.

భారత్ ఇన్నింగ్స్: షెఫాలి వర్మ నాటౌట్ 79; స్మృతి మంధాన ఎల్బీ (బి) కవిష 1; జెమీమా (బి) కవిష 9; హర్మన్ ప్రీత్ నాటౌట్ 21; ఎక్స్ ట్రాలు 5 మొత్తం: (13.2 ఓవర్లలో 2 వికెట్లకు) 115; వికెట్ల పతనం: 1-27, 2-67; బౌలింగ్: మల్షా షెహాని 2.2-0-28-0; మల్కి మదారా 2-0-11-0, నిమష మీపగే 2-0-29-0; కవిష దిల్హారి 3-0-18-2; ఇనోక రణవీర 4-0-280.



## బీపీఎల్‌లో తీవ్ర విషాదం
# మైదానంలో కుప్పకూలి ప్రాణాలు విడిచిన కోచ్

బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఢాకా క్యాపిటల్స్ అసిస్టెంట్ కోచ్ మహబూబ్ అలీ జాకీ (59) హఠాన్మరణం చెందారు. శనివారం సిల్హెట్ లో ఢాకా క్యాపిటల్స్, రాజ్ షాహి వారియర్స్ మ్యాచ్ ప్రారంభానికి కొన్ని నిమిషాల ముందు మహబూబ్ ఉన్నట్టుండి మైదానంలో కుప్పకూలారు. వెంటనే అతడిని అక్కడున్నవారు అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మహబూబ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వార్త తెలియగానే మైదానంలో ఉన్న ఆటగాళ్లు, అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే సిల్హెట్ టైటాన్స్, నోఖాలి ఎక్స్ప్రెస్, చట్టోగ్రామ్ రాయల్స్ జట్ల ఆటగాళ్లు, కోచ్లు ప్రాక్టీస్ ఆపేసి ఆస్పత్రికి చేరుకున్నారు.

మహబూబ్ తన ఆరోగ్య సమస్యలు గురించి చెప్పలేదని ఢాకా క్యాపిటల్స్ టీమ్ అధికారులు పేర్కొన్నారు. జాకీ మృతి పట్ల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఎక్స్ వేదికగా సంతాపం వ్యక్తం చేసింది. మరోవైపు, ఢాకా క్యాపిటల్స్, రాజ్షాహి వారియర్స్ షెడ్యూల్ ప్రకారం జరిగింది. ఇన్నింగ్స్ విరామ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.

# దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదు : నిధి అగర్వాల్



ప్రభాస్‌తో కలిసి 'ది రాజాసాబ్' అంటూ సందడి చేసేందుకు నిధి అగర్వాల్ సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 9న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా నిధి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ''ఈ సినిమాలో ప్రతిఒక్కరి పాత్రకు ప్రాధాన్యం ఉంది. ప్రభాస్ 6.2 అడుగులు, నేను 5.7 అడుగులు.. ఆయన హైట్ ను బ్యాలెన్స్ చేయడం కోసం పెద్ద హీల్స్ వేసుకుని యాపిల్ బాక్స్ లపై నిల్చున్నా. సహనా సహనా సాంగ్ ను స్క్రీన్ పై కొత్తగా చూస్తారు. కాస్ట్యూమ్స్ చాలా కలర్ ఫుల్ గా కనిపిస్తాయి. నిర్మాత ఏ విషయంలోనూ రాజీ పడలేదు. తెర పైనే కాదు.. నిజజీవితంలోనూ ప్రభాస్ స్వీట్ పర్సన్. నా కెరీర్ లో అంత మంచి వ్యక్తిని చూడలేదు. ఆయన అతిథి మర్యాదల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇంటి నుంచి భోజనం తెప్పిస్తారు. నేను విరామ సమయంలో కుటుంబంతో గడుపుతాను. ధ్యానం చేసుకుంటా. సామాజిక సేవ కూడా చేస్తాను. కానీ, దాని గురించి బయటకు చెప్పడం నాకు ఇష్టం లేదు. విదేశాల్లో షూటింగ్ కు వెళ్లినప్పుడు చిన్న గ్యాస్ సిలిండర్ వెంట తీసుకెళ్తాను. ప్రతిరోజు టిఫిన్, డిన్నర్ నేనే వండుకుంటాను''

''రాజాసాబ్ విడుదలయ్యాక నా అప్ కమింగ్ ప్రాజెక్ట్ ల గురించి చెబుతాను. తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా, ఇతర భాషల్లోనూ కొన్నిటికి సైన్ చేశా. 2026 మొత్తం బిజీనే. నాకు ఓటీటీ సినిమాలంటే ఇష్టం. డైరెక్ట్ ఓటీటీ ప్రాజెక్ట్ లు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నా. మంచి కథ ఉంటే కచ్చితంగా చేస్తా. 2025లో రెండు ప్రత్యేక అనుభవాలు ఉన్నాయి. రాజాసాబ్ షూటింగ్, 'హరి హర వీరమల్లు' ప్రచార సమయంలో పవన్ నన్ను ప్రశంసించడం ఎప్పటికీ మర్చిపోలేను'' అని నిధి చెప్పారు.

# సూర్య కొత్త సినిమా.. స్టోరీ రివీల్ చేసిన నిర్మాత

పేరుకే తమిళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ సూర్యకు కోట్లాదిమంది ఫ్యాన్స్ ఉన్నారు. మరీ ముఖ్యంగా అమ్మాయిల్లో ఇతడికి చాలా ఫాలోయింగ్ ఉంది. గతంలో 'రక్తచరిత్ర 2' అనే తెలుగు-హిందీ ద్విభాషా చిత్రంలో నటించాడు గానీ పూర్తిస్థాయిలో తెలుగు మూవీ చేయలేదు. అలాంటిది ఇప్పుడు 'సార్', 'లక్కీ భాస్కర్' దర్శకుడు తీస్తున్న సినిమా చేస్తున్నాడు. షూటింగ్ జరుగుతుందని తెలుసు గానీ కాన్సెప్ట్ ఏంటనేది బయటకు రాలేదు. ఇప్పుడు స్వయానా నిర్మాత నాగవంశీ.. స్టోరీ కాస్త రివీల్ చేశారు. ఈ మూవీలో హీరో సూర్య.. 'గజిని'లో సంజయ్ రామస్వామిలా ఓ ధనవంతుడు. అతడి వయసు 45 ఏళ్లు. అలాంటి ఇతడు 20 ఏళ్ల అమ్మాయి(మమిత)తో ప్రేమలో పడతాడు. వీళ్ల మధ్య స్నేహం, ప్రేమ, కోపం.. ఇలా చాలా ఎమోషన్స్ ఉంటాయి. వాళ్ల మధ్య ఉన్నది ప్రేమా కాదా అనేది స్టోరీ పాయింట్ అని నాగవంశీ చెప్పుకొచ్చారు. చూస్తుంటే సూర్య.. ఈసారి ఏదో కొత్తగా ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నాడు.

సూర్య గత కొన్నేళ్లుగా చేస్తున్న సినిమాల చూస్తే చాలావరకు యాక్షన్ కమర్షియల్ ఎంటర్ టైనర్స్ ఉన్నాయి. చాన్నాళ్ల తర్వాత ఇప్పుడు ఓ లవ్ స్టోరీ అని తెలిసి తెలుగు ఫ్యాన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. వెంకీ అట్లూరి తీస్తున్న ఈ సినిమాలో సూర్య, మమిత బైజుతో పాటు రవీనా టండన్ కూడా కీలక పాత్ర చేస్తోంది. మరో రెండు మూడు రోజుల షూటింగ్ మాత్రమే బ్యాలెన్స్ ఉంది. వచ్చే వేసవిలో లేదంటే వేసవి చివరలో థియేటర్లలో రిలీజయ్యే అవకాశాలైతే ఉన్నాయి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.